


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ గురువారం 26, జూన్ 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-

# యువత ఆత్మహత్యలు

- వారి మరణాల్లో సూసైడ్‌లే అధికం
- పురుషుల కంటే మహిళల్లో ఎక్కువ 'కాజ్ ఆఫ్ డెత్ నివేదిక
- 2020-22ః విశ్లేషణలో వెల్లడి

అక్షర విజేత,ఢిల్లీ:

భారత్‌లో చోటు చేసుకునే మరణాల్లో ఆత్మహత్యల వాటా ఆందోళన కలిగిస్తున్నది. దేశ యువత విషయంలో ఈ పరిస్థితి తీవ్రత అధికంగా ఉన్నది. భారతీయ యువత (15-29 ఏండ్లు) మరణాలలో సూసైడ్‌లు అధికంగా ఉన్నాయి. అందులోనూ పురుషుల కంటే మహిళల ఆత్మహత్యల సంఖ్యే ఎక్కువగా ఉన్నాయి. ఆఫీస్ ఆఫ్ ది రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా 'కాజ్ ఆఫ్ డెత్' తాజా నివేదిక 2020-22 విశ్లేషణ ఈ విషయాలను వెల్లడిస్తున్నాయి. ఈ ఏజ్ గ్రూపులో ప్రతీ ఆరు మరణాల్లో ఒకటి, అంటే 17.1 శాతం ఆత్మహత్యల ద్వారానే కావటం గమనార్హం. ఇక ప్రపంచవ్యాప్తంగా యువత మరణాల్లో ఆత్మహత్యలది మూడో స్థానంగా ఉన్నదని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) తెలిపింది. భారత్‌లో గత రెండు దశాబ్దాలుగా యువత మరణాలకు ప్రధానమైన రెండు కారణాలలో ఆత్మహత్య ఒకటిగా ఉండటం ఆందోళన కలిగిస్తున్నది.



# విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలి

- జిల్లాల్లోని ఐఏఎస్ అధికారులు వారానికి రెండు పాఠశాలలను సందర్శించాలి..
- పాఠశాలల్లో అవసరమైన మేర నూతన గదులు నిర్మించాలి
- పాఠశాలల్లో సోలార్ కిచెన్లు ఏర్పాటు చేయాలి
- పదో తరగతి ఉత్తీర్ణులైన ప్రతి ఒక్కరూ ఇంటర్మీడియట్‌లో చేరేలా చూడాలి
- విద్యా శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి



అక్షర విజేత, హైదరాబాద్:

తెలంగాణలో విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్లు వారంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని సీఎం సూచించారు. విద్యా శాఖపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో 48 వేల మంది చేరారని అధికారులు సీఎంకు వివరించారు. పెరిగిన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నూతన గదులు నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు అవసరమైన వసతులను పాఠశాలల్లో కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. మధ్యాహ్న భోజనం తయారీకి సంబంధించి గ్యాస్, కట్టెల పొయ్యిల బాధల నుంచి మధ్యాహ్న భోజనం తయారు చేసే మహిళలకు విముక్తి కల్పించాలని సోలార్ కిచెన్లు ఏర్పాటుపై తక్షణమే దృష్టి సారించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు తెలియజేశారు.

# భారతీయుల కలలు మోసుకుని 'శుభా'రంభం

- నింగికెగిసిన డ్రాగన్
- 28 గంటల తర్వాత రోదసీ స్టేషన్‌కు
- ప్రధాని మోడీ సహ పలువురి హర్షం



అక్షర విజేత, ఫ్లోరిడా :

భారత రోదసీ చరిత్రలో సరికొత్త అధ్యాయం మొదలైంది. భారత వ్యోమగామి శుభాంశు శుక్లా సహా నలుగురు వ్యోమగాములను తీసుకుని డ్రాగన్ అంతరిక్ష నౌక రోదసీలోకి ప్రయాణం ఆరంభించింది. ఫ్లోరిడాలోని నాసా కెన్నడీ స్పేస్ సెంటర్ నుండి బుధవారం మధ్యాహ్నం 12.01 గంటలకు (భారత కాలమానం ప్రకారం) ఫాల్కన్ 9 రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించారు. దాదాపు 10 నిముషాల తర్వాత రాకెట్ నుండి డ్రాగన్ క్యాప్సుల్ విడిపోయి అంతరిక్ష స్టేషన్ దిశగా తన ప్రయాణం కొనసాగించింది. పలు అంతరాయాలు, జాప్యాల అనంతరం యాక్సిమ్ మిషన్ ప్రారంభమైంది. వాస్తవానికి మే 29నే ఈ ప్రయోగం జరగాల్సి వుంది. కానీ ఆరుసార్లు వాయిదాపడింది. బుధవారం కూడా ప్రయోగానికి కొద్ది నిముషాల ముందు సాఫ్ట్‌వేర్‌లో ఏదో సమస్య తలెత్తగా వెంటనే శాస్త్రవేత్తలు జోక్యం చేసుకుని సరిదిద్దడంతో ప్రయోగం సాఫీగా జరిగింది. దాదాపు 28గంటల ప్రయాణం అనంతరం వ్యోమగాములు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్)కు చేరుకుంటారు. భారత కాలమానం ప్రకారం గురువారం సాయంత్రం 4.30గంటలకు అంతరిక్ష నౌక ఐఎస్ఎస్‌తో డ్రాగన్ క్యాప్సుల్ అనుసంధానమవుతుంది.

# నోబెల్ బహుమతిపై ట్రంప్ ఆకాంక్ష



- అమెరికా నుంచి అధికారికంగా ప్రతిపాదన..
- విరమించుకున్న ఉక్రెయిన్ సభ్యుడు..

అక్షర విజేత, హైదరాబాద్:

టీజీఎస్‌ఆర్టీసీలో 11 కార్మిక సంఘాలతో ఒకే జేఏసీ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ఇప్పటి వరకు ఆర్టీసీలో వేర్వేరుగా రెండు జేఏసీలు ఉన్న విషయం తెలిసిందే. ఒకే జేఏసీగా ఏర్పడేందుకు అనుకూలంగా గతంలోని రెండు జేఏసీలను రద్దు చేసుకుంటున్నట్లు ఆయా సంఘాల నేతలు ప్రకటించారు. మంగళవారం ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న అధ్యక్షతన 11 కార్మిక సంఘాల నేతల సమావేశం జరిగింది. ఎంప్లాయిస్ యూనియన్ (ఈయూ), టీజీఎస్‌ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్), టీఎమ్‌యూ(అశ్వత్థామరెడ్డి), టీఎమ్‌యూ (థామస్‌రెడ్డి), ఎస్‌డబ్ల్యూయూ, టీజేఎమ్‌యూ, ఎన్ఎమ్‌యూ, బీడబ్ల్యూయూ, బీకేయూ, కార్మిక సంఘ్, కార్మిక పరిషత్, ఎస్టీఎమ్‌యూ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఒకే జేఏసీగా ఏర్పడాలని అన్ని సంఘాలు ఏకగ్రీవంగా తీర్మానం చేశాయని ఎస్‌డబ్ల్యూఎఫ్ ప్రధాన కార్యదర్శి వీఎస్ రావు తెలిపారు. జేఏసీ విధివిధానాలపై చర్చించేందుకు జులై 2వ తేదీ మరోసారి సమావేశం కావాలని నిర్ణయించారు. సంక్షోభాల్లో కూడా వేగంగా ఒప్పందాలు చేయించడంలో ట్రంప్ కీలక పాత్ర పోషించారు. ఇరాన్-ఇజ్రాయిల్ మధ్య శాంతి ఒప్పందం కుదర్చడంలో పాత్ర ఉంది. ఆయన నాయకత్వాన్ని నోబెల్ ప్రైజ్‌తో గుర్తించాలి" అని కోరారు. ఇరాన్-ఇజ్రాయిల్ మధ్య 12 రోజులపాటు సాగిన యుద్ధంలో కాల్పుల

# మూడు నెలల్లో పంచాయతీ ఎన్నికలు

30 రోజుల్లో వార్డుల విభజన, రిజర్వేషన్లు పూర్తిచేయాలి
స్థానిక ఎన్నికలపై హైకోర్టు తీర్పు మాజీ సర్పంచులకు అధికార కొనసాగింపు పిటిషన్ తిరస్కరణ




# బనకచర్లను అడ్డుకుంటాం



- 30న ప్రజాభవన్‌లో పీపీటీ
- బ్యారేజీల పునరుద్ధరణకు
- కన్సల్టెంట్‌గా ఎన్డీఎస్ఏ
- సత్వరమే సాగర్‌లో పూడికతీత
- ఆధునిక సాంకేతికతతో ఎస్ఎల్‌బీసీ పనులు
- నీటిపారుదల శాఖకు ఇద్దరు సైనికాధికారులు
- పదోన్నతులు, బదిలీలకు గ్రీన్ సిగల్ :
- సమీక్షలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

# యువత ఆత్మహత్యలు

**అన్ని ఏజ్‌గ్రూపుల్లో 'ఆత్మహత్య'కు చోటు లేదు**

దేశవ్యాప్తంగా అన్ని ఏజ్‌గ్రూపులలో మరణాలకు టాప్-10 కారణాల్లో 'ఆత్మహత్య' లేదు. ఇందులో హృదయ సంబంధ వ్యాధులు అగ్రస్థానంలో ఉన్నాయి. ఆ తర్వాత శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, క్యాన్సర్లు ఉన్నాయి. దేశ యువత ఆత్మహత్యలతో మరణాలకు గురవుతున్న సందర్భాలు ఎక్కువగా ఉన్నాయని ఈ గణాంకాలు వెల్లడిస్తున్నాయి

**యువత మరణాల్లో టాప్-5 కారణాలు**

భారత్‌లోని అన్ని మరణాల్లో 15-29 ఏండ్లున్న ఏజ్ గ్రూప్ వాటా ఐదు శాతంగా ఉన్నది. వీరి మరణాల్లో సూసైడ్‌లు, రోడ్ యాక్సిడెంట్‌లు మొదటి రెండు ప్రధాన కారణాలుగా ఉన్నాయి. ఆ తర్వాతి స్థానాల్లో హృదయ సంబంధ వ్యాధులు, అనుకోకుండా అయ్యే గాయాలు(రోడ్లు యాక్సిడెంట్లు కాకుండా పడిపోవటం, మునిగిపోవటం, జంతువుల కాటు, కాలిన గాయాలు, వైద్య, శస్త్ర చికిత్స సమస్యలు), జీర్ణ సంబంధ వ్యాధులు, శ్వాసకోశసంబంధ ఇన్ఫెక్షన్లు, అన్ని ఇతర కారణాలు ఉన్నాయి.

ఎన్సీఆర్బీ ప్రకారం ఇలా..

నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్సీఆర్బీ) సమాచారం ప్రకారం.. 18-30 ఏండ్లున్నవారిలో ఆత్మహత్యలకు ఐదు ప్రధాన కారణాల్లో కుటుంబ సమస్యలు (32.4 శాతం), ప్రేమ వ్యవహారాలు (8 శాతం), వివాహ-సంబంధమైనవి (7.5 శాతం), మానసిక అనారోగ్యం (7.4 శాతం), మాదక ద్రవ్యాల వినియోగం (5.2 శాతం) వంటివి ఉన్నాయి. ఇక వివాహ సంబంధ ఆత్మహత్యల్లో వరకట్న సంబంధ సమస్యలే 28 శాతంగా ఉన్నాయి. ఇందులో 93 శాతం మంది మహిళలు ఆత్మహత్యలు చేసుకోవటం గమనార్హం.

**పదో స్థానంలో భారత్**

15-29 ఏండ్ల వయసున్నవారిలో ఆత్మహత్య మరణాల సంఖ్య (60,700 కంటే ఎక్కువ) భారత్‌లోనే అత్యధికంగా ఉన్నది. అయితే, ఈ వయసు గలవారు భారత్‌లో అత్యధిక సంఖ్యలో (34.5 కోట్ల మంది) ఉండటం గమనార్హం. పెద్ద దేశాల్లో, భారత్ అత్యధిక ఆత్మహత్య రేటు 15.7తో టాప్-10 దేశాల్లో పదో స్థానంలో ఉన్నది. ఇది భారత పొరుగు దేశాల కంటే ఎక్కువే. ఈ జాబితాలో ఉరుగ్వే, దక్షిణాఫ్రికా, రష్యాలు అగ్రస్థానాల్లో ఉన్నాయి.

**మహిళల ఆత్మహత్యలు పురుషుల కంటే ఎక్కువ**

యువత మరణాల్లో ఆత్మహత్యల వాటా మహిళలది అత్యధికంగా 18.2 శాతంగా ఉన్నది. పురుషుల విషయంలో ఇది 16.3 శాతంగా నమోదైంది. 2010-13 మధ్య అత్యధికంగా 21.8 శాతం మంది మహిళలు ఆత్మహత్యలతో ప్రాణాలు కోల్పోయారు. ఆ సమయంలో పురుషుల ఆత్మహత్యల వాటా 15 శాతంగా ఉన్నది. దాదాపు పదేండ్లలో స్త్రీ, పురుషుల మధ్య ఆత్మహత్యల్లో అంతరం తగ్గటం గమనించాల్సిన అంశం.

# విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలి

పదో తరగతిలో ఉత్తీర్ణులవుతున్న విద్యార్థుల సంఖ్యకు, ఇంటర్మీడియట్‌లో నమోదు అవుతున్న విద్యార్థుల సంఖ్యకు మధ్య వ్యత్యాసం ఎక్కువ ఉండడంపై ముఖ్యమంత్రి అధికారులను ప్రశ్నించారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా కచ్చితంగా ఇంటర్మీడియట్‌లో చేరేలా చూడాలని సీఎం సూచించారు.ఇంటర్మీడియట్ అనంతరం జీవనోపాధికి అవసరమైన స్కిల్ట్ కోర్సుల్లో శిక్షణ పొందవచ్చని.. తద్వారా వారి జీవితానికి ఢోకా ఉండదని సీఎం అభిప్రాయపడ్డారు.సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ ఏ.శ్రీదేవసేన, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి ఎం.హరిత తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ భవిష్యత్ అవసరాలపై ప్రణాళికలు రూపొందించాలి !

పెరుగుతున్న హైదరాబాద్ నగర జనాభా అవసరాలకు అనుగుణంగా రాబోయే 25 సంవత్సరాలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్‌కు సంబంధించి ప్రత్యేకంగా సమగ్రమైన పాలసీని తయారు చేయాలని ఆదేశించారు.నగరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై మున్సిపల్ వ్యవహారాలు, పట్టణాభివృద్ధి శాఖ అధికారులతో ముఖ్యమంత్రి గారు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి పనుల పురోగతిపై వివరాలను అధికారులు సమావేశంలో వివరించారు.కోర్ అర్బన్ తో పాటు సెమీ అర్బన్, రూరల్ ఏరియాలపైనా ఒక స్పష్టమైన విధానంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంటుందని, అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు సూచించారు.అభివృద్ధి పనులకు సంబంధించి వివరాలను అధికారులు తెలియజేయగా, ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్‌లో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి గారు చెప్పారు. తాగునీటి సరఫరా, డ్రైనేజ్, రోడ్లు, మెట్రో కనెక్టివిటీ, ఎలివేటెడ్ కారిడార్లకు సంబంధించి పూర్తి ప్రణాళికలను తయారు చేయాలన్నారు.ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధిలో కొనసాగుతున్న తాగునీటి సరఫరా, సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్స్ పనుల్లో ప్రస్తుత పరిస్థితిని అధికారులు వివరించారు. అసంపూర్తిగా ఉన్న పనులను సాధ్యమైనంత తొందరగా పూర్తి చేయాలని చెప్పారు. ముఖ్యంగా నగరంలో పారిశుధ్యం విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని, వర్షాకాలంలో డెంగ్యూ, చికున్ గున్యా లాంటి సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# నోబెల్ బహుమతిపై ట్రంప్ ఆకాంక్ష

విరమణకు ఆయన ఒప్పందం కుదిర్చారని చెబుతోంది. వాస్తవానికి యుద్ధం మధ్యలో దిగిన అమెరికా అధ్యక్షుడికి స్వదేశంతో పాటు.. ప్రపంచవ్యాప్తంగా వచ్చిన ఒత్తిడి తట్టుకోలేకే వెనక్కి తగ్గిన సంగతి తెలిసిందే.. సాధారణంగా నోబెల్ శాంతి బహుమతి కి ఆయా దేశాల జాతీయ పార్లమెంట్ సభ్యులు, విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు, ఇతరులు నామినేషన్ల ను సమర్పించవచ్చు. మరోవైపు నోబెల్ శాంతి బహుమతి తనను వరించకపోవచ్చని ఇటీవల కాలంలో ట్రంప్ తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు. దీనికి సంబంధించి ఆయన సోషల్ మీడియా ట్రూత్‌లో పోస్టు చేస్తూ "నేను ఏం చేసినా.. నాకు నోబెల్ ప్రైజ్ రాదు. భారత్-పాక్ మధ్య యుద్ధం ఆపినా.. సెర్బియా %-% కొసావో మధ్య పోరాటాన్ని నిలిపినా బహుమతి లభించదు" అని విచారం వ్యక్తం చేశారు.

**ప్రతిపాదన విరమించుకున్న ఉక్రెయిన్ సభ్యుడు..**

ట్రంప్ పేరును ఉక్రెయిన్‌కు చెందిన చట్టసభ సభ్యుడు ఒలెక్సాండర్ మెరెఝూకో కూడా నోబెల్‌కు ప్రతిపాదించారు. కానీ, అమెరికా అధ్యక్షుడు రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపడంలో విఫలం కావడంతో ఇప్పుడు తాజాగా ఆ నామినేషన్‌ను ఉపసంహరిం చుకుంటున్నట్టు ప్రకటించారు. తనకు ట్రంప్‌పై నమ్మకం పోయిందని ఆయన ఈసందర్భంగా వ్యాఖ్యానించారు. తాను అధికారంలోకి వచ్చిన 24 గంటల్లో ఉక్రెయిన్-రష్యా యుద్ధాన్ని ఆపుతానని ఎన్నికల వేళ ట్రంప్ హామీ ఇచ్చారు. ఆయన ప్రతి పాదించిన శాంతి ఒప్పందాన్ని ఉక్రెయిన్ అంగీకరించినా..రష్యా ఒప్పుకోలేదు. ఇటీవల పాకిస్తాన్ ప్రభుత్వం ట్రంప్ పేరును నోబెల్ ప్రైజ్‌కు నామినేట్ చేసింది. ఆ మర్నాడే ఆయన ఇరాన్‌పై బంకర్ బస్టర్ బాంబులతో దాడులు చేయించారు. ఈ పరిణామాలతో ఒక్కసారిగా పాక్ షాక్‌కు గురైంది. తమ పొరుగుదేశంపైనే ట్రంప్ విరుచుకుపడటంతో ఏం చేయాలో పాలుపోలేదు. చివరికి పాక్ ప్రతిపక్షాలు ఆ ప్రభుత్వాన్ని తప్పుపట్టాయి. నోబెల్ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశాయి. ఇక భారత్ కూడా పాక్‌తో ఘర్షణను ట్రంప్ ఆపలేదని పలుమార్లు తేల్చిచెప్పింది.

# భారతీయుల కలలు మోసుకుని 'శుభా'రంభం



**31 దేశాలు%60 అధ్యయనాలు**

ఈ మిషన్‌లో గ్రూపు కెప్టెన్ శుక్లా పైలట్‌గా వ్యవహరిస్తారు. మరో ముగ్గురు క్రూ మెంబర్స్ వుంటారు. వారు అమెరికాకు చెందిన కమాండర్ పెగ్గి విట్సన్, పోలెండ్‌కి చెందిన మిషన్ స్పెషలిస్ట్ స్లావోజ్ ఉజన్స్కి, హంగేరికి చెందిన మిషన్ స్పెషలిస్ట్ టిబూర్ కపు. మొత్తంగా 31 దేశాలకు ప్రాతినిధ్యం వహించే 60 శాస్త్రీయ అధ్యయనాలు, కార్యకలాపాలపై ఎఎక్స్-4 బృందం పరిశోధనలు జరపనుంది. ఈ దేశాల్లో భారత్, అమెరికా, పోలెండ్, హంగేరి, సౌదీ అరేబియా, బ్రెజిల్, నైజీరియా, యుఎఇ, ఇంకా పలు యూరప్ దేశాలు వున్నాయి. నాసా నిర్వహించనున్న ఐదు ఉమ్మడి అధ్యయనాల్లో కూడా శుభాంశు పాల్గొంటారు.

**41ఏండ్ల అనంతరం**

దాదాపు 41ఏండ్ల తర్వాత భారత వ్యోమగామి అంతరిక్షంలో గడపబోతు న్నారు. గతంలో 1984లో సోవియట్ యూనియన్‌కి చెందిన సోయుజ్ అంతరిక్ష నౌకలో రాకేష్ శర్మ అంతరిక్షం లోకి వెళ్ళగా ఇప్పుడు శుభాంశు శుక్లా రెండో భారతీయుడుగా చరిత్ర సృష్టించారు.

**ఈ త్రివర్ణపతాకం చెబుతోంది...**

ప్రయాణం ఆరంభించగానే శుభాంశు శుక్లా మొదటి సందేశం పంపుతూ, "నా దేశ ప్రజలకు నమస్కారాలు. 40ఏళ్ళ తర్వాత మనం మళ్ళీ రోదసీలోకి వెళుతున్నాం. ఇది చాలా అద్భుతమైన ప్రయాణం. నేను ఒంటరిని కానని, నాతోపాటు మీరందరూ వున్నారని నా భుజస్కంధాలపై వున్న ఈ త్రివర్ణ పతాకం నాకు చెబుతోంది." అని ఆయన ఉద్వేగంగా వ్యాఖ్యానించారు.ఇది తన ప్రయాణం కాదని, భారత మానవ సహిత రోదసీ కార్యక్రమానికి నాంది అని పేర్కొన్నారు. ఈ ప్రయాణంలో నా దేశ ప్రజలందరినీ భాగస్వాములను చేయాలనుకుంటున్నాను. మనందరం కలిసి భారత మానవ సహిత రోదసీ కార్యక్రమాన్ని ప్రారంభిద్దాం. జై హింద్, జై భారత్" అని వ్యాఖ్యానించారు.

**భారతీయుల ఆశలు మోసుకుని%**

ప్రధాని ప్రభృతుల ఆనందం

140కోట్లమంది భారతీయుల ఆశలను మోసుకుని శుభాంశు శుక్లా రోదసీలోకి వెళ్ళారని ప్రధాని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. ఈ ప్రయోగం విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. డ్రాగన్ రోదసీలోకి దూసుకెళ్ళగానే ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. శుక్లాను చూసి భారత్ గర్వపడుతోంది రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు. దేశ చరిత్రలో ఇదొక కీలకమైన మైలురాయి అని పేర్కొన్నారు.

**తల్లి భావోద్వేగం**

భారత అంతరిక్ష చరిత్రలో నిలిచిపోయే ఘట్టం ఆవిష్కృతమవుతున్న వేళ భారత వైమానికదళ అధికారి, వ్యోమగామి శుభాంశు శుక్లా తల్లి ఆశా శుక్లా భావోద్వేగానికి గురయ్యారు. ఆయనతండ్రి శంభు దయాళ్ శుక్లా స్పందిస్తూ ఇది తన జీవితంలో అత్యంత ఆనందకరమైన రోజని వ్యాఖ్యానించారు. ఇలాంటి బిడ్డకు తండ్రి కావడం అదృష్టమన్నారు.

**14 రోజుల్లో ఇస్రో ఏడు ప్రయోగాలు**

అంతరిక్ష కేంద్రంలో శుభాంశు శుక్లా బృందం 14రోజుల పాటు వుంటుంది. ఈ సమయంలో సైన్స్, వాణిజ్య కార్యకలాపాలపై పరిశోధనలు, ప్రయోగాలు నిర్వహిస్తారు. ఇస్రో తరపున మొత్తంగా ఏడు ప్రయోగాలు నిర్వహించనున్నారు. సుదీర్ఘకాలం రోదసీ యాత్రలు జరిపే సమయంలో తీసుకోవాల్సిన పోషకాహారం, ప్రాణాధార వ్యవస్థల విషయంలో పురోగతి సాధించడానికి ఉద్దేశించిన ప్రయోగం కూడా ఇందులో వుంది. రోదసీలో భార రహిత స్థితిలో తేలియాడే సమయంలో శరీరంలోని ఎముకలు, గుండె కండరాలు, రోగ నిరోధక వ్యవస్థ, రక్త నాళాలపై వుండే ప్రభావాలపై కూడా వీరు పరిశోధనలు జరుపుతారు.

# మూడు నెలల్లో పంచాయతీ ఎన్నికలు

రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ సర్పంచులు, వార్డు మెంబర్ల పదవులకు మూడు నెలల్లోగా ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వంతోపాటు రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేస్తూ తీర్పు వెల్లడించింది. ఎన్నికల నిర్వహణకు సెప్టెంబర్ 30 తుదిగడువుగా విధించింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మాధవీదేవి బుధవారం తీర్పునిచ్చారు. నల్లగొండ జిల్లా మల్లేపల్లి, కుర్మపల్లి తాజా మాజీ సర్పంచులు పార్వతి, శ్రీనివాస్, జనగాం జిల్లా కాంచనపల్లి తాజా మాజీ సర్పంచ్ విజయ, నిర్మల్ జిల్లా తల్వెద తాజా మాజీ సర్పంచ్ అనిల్‌కుమార్, కరీంనగర్ జిల్లా చంగర్ల తాజా మాజీ సర్పంచ్ వేణుగోపాల్, నిజయతీగూడెం తాజా మాజీ సర్పంచ్ మురళీధర్ హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీరి తరపు న్యాయవాదులు చేసిన వాదనలను హైకోర్టు ఆమోదించింది. 'గ్రామ పంచాయతీల పదవీకాలం 2024, జనవరి 31తో ముగిసింది. రాజ్యాంగం ప్రకారం పదవీకాలం ముగిసేలోపే ఎన్నికలు నిర్వహించాలన్న దానిపై రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకోవాలి. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం చేయాలి. గత పాలకవర్గాల పదవీ కాలం పూర్తయి 14 నెలల కంటే ఎక్కువ సమయమే అయింది. ఈ ఆలస్యం సమర్థనీయమా? కాదా? అనే అంశంలోకి వెళ్లడం లేదు. వార్డుల విభజన, సర్పంచుల పదవులు, వాటికి రిజర్వేషన్ల వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వం 20 రోజుల గడువు కావాలని కోరింది. తాము 30 రోజుల గడువు ఇస్తున్నాం. ఈ మేరకు అవి పూర్తి చేసి రాష్ట్ర ఎన్నికల సంఘానికి వాటి వివరాలు నివేదించాలి. ఆ తర్వాత రాష్ట్ర ఎన్నికల సంఘం 60 రోజుల్లోగా రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ సర్పంచులు, వార్డు సభ్యుల పదవులకు ఎన్నికలు పూర్తి చేయాలి. ఎన్నికల నిర్వహణపై ఐదు దశల ప్రక్రియను పూర్తి చేసేందుకు కనీసం 20 రోజులు అవసరమని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. దీనిని పరిగణనలోకి తీసుకుంటున్నాం. తామిచ్చే తీర్పు ప్రతి అందినప్పటి నుంచి 30 రోజుల గడువు రాష్ట్ర ప్రభుత్వానికి ఇస్తున్నాం. ఎన్నికలు నిర్వహించేందుకు తేదీలపైనా రాష్ట్ర ప్రభుత్వం కూడా సమ్మతి చెప్పాలి. ఆ తర్వాత రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ ప్రక్రియ అంతా సెప్టెంబర్ 30నాటికి పూర్తి చేయాలి' అని తీర్పు వెల్లడించింది.

విచారణ సమయంలో హైకోర్టు ప్రశ్న

స్థానిక సంస్థలకు ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారని రాష్ట్ర ప్రభుత్వంతోపాటు రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను హైకోర్టు గత విచారణ సమయంలో ప్రశ్నించింది. గత ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహిస్తామని హామీ ఇచ్చి ఇప్పటి వరకు ఎందుకు అమలు చేయలేదని అడిగింది. గతేడాది డిసెంబర్‌లో జరిగిన విచారణ సమయంలో ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహిస్తామని ఇచ్చిన హామీ ఎందుకు అమలు చేయలేదని ఆరా తీసింది. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లను ఖరారు చేసి ఎన్నికలకు సమాయత్తం అయ్యేందుకు సుమారు నెల రోజుల గడువు అవసరమని రాష్ట్రం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ మహ్మద్ ఇమ్రాన్ ఖాన్ చెప్పారు. ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందనీ, అయితే, సమగ్ర ప్రక్రియ పూర్తి చేసేందుకు కొంత వ్యవధి అవసరమని కోరారు. వార్డు విభజన, రిజర్వేషన్ల వర్గీకరణకు కనీసం 20 రోజుల గడువు కావాలని విన్నవించారు. దీనిపై రాష్ట్ర ఎన్నికల సంఘం తరఫు సీనియర్ న్యాయవాది విద్యాసాగర్ స్పందిస్తూ.. ప్రభుత్వం నుంచి అన్ని అనుమతులు లభించిన తర్వాత స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు రెండు మాసాల సమయం తమకు అవసరమన్నారు. ప్రభుత్వం నుంచి చట్ట ప్రకారం అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తే రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి ఏర్పాట్లు చేసేందుకు రెండు నెలల సమయం అవసరమని వాదించారు.

పిటిషనర్ల తరఫు లాయర్ భాస్కర్ రెడ్డి వాదిస్తూ.. 2024, జనవరి 31తో సర్పంచుల పదవీ కాలం ముగిసిందనీ, పదవీ కాలం ముగిసి దాదాపు 18 నెలలు అయ్యిందని వాదించారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల కాలపరిమితి ముగిసిన ఆరు నెలల్లోగా ఎన్నికలు నిర్వహించాలనే నిబంధనను ప్రభుత్వం ఉల్లంఘించిందని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. సర్పంచుల పదవీ కాలం ముగిసి ఏడాదిన్నర కాలమవుతున్నా రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం లేదని వాదించారు. తాజా మాజీ సర్పంచ్‌లను పక్కన పెట్టి గ్రామ పంచాయతీలను పర్యవేక్షించడానికి ప్రత్యేక అధికారులను నియమించడం ప్రజాస్వామ్యాన్ని కాలరాయడమేనన్నారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం-2018 నిబంధనలకు తిలోదకాలిచ్చిందని చెప్పారు. పదవీకాలం ముగిసిన ఆరునెలల్లోగా స్థానిక ప్రభుత్వాల ఏర్పాటు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. రాజ్యాంగ అధికరణాల స్ఫూర్తిని నీరుగార్చిందన్నారు.

గత విచారణ సమయంలో కూడా ఎన్నికలు నిర్వహించేందుకు రెండు నెలల గడువు కోరిన ప్రభుత్వం మళ్లీ ఇప్పుడు గడువు కోరడాన్ని తీవ్రంగా పరిగణించాలని కోరారు. ప్రత్యేక అధికారుల పాలనలో సమస్యలు పేరుకు పోయాయనీ, సమస్యల పరిష్కారంలో తీవ్ర అలసత్వం నెలకొందని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. పాలకమండళ్లు లేకపోవడంతో కేంద్రం నుంచి రావాల్సిన నిధులకు కోత పడే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లో పనులు చేపట్టేందుకు రాష్ట్ర ఆర్థిక సంఘం ద్వారా నిధులను అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు సర్పంచులుగా తమ సొంత డబ్బులు వెచ్చించారని గుర్తుచేశారు. తక్షణమే ఆ నిధుల్ని విడుదల చేసేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఎన్నికలు నిర్వహించేందుకు ఇంకా గడువు కావాలనే యోచనలో ప్రభుత్వముంటే ఎన్నికలు నిర్వహించే వరకు సర్పంచులకు పాలనా బాధ్యతలు అప్పగించేలా మధ్యంతర ఆదేశాలు వెలువరించాలని కోరారు. మాజీ సర్పంచులకు అధికార పగ్గాలు ఇవ్వాలన్న అభ్యర్థనను హైకోర్టు వ్యతిరేకించింది. సెప్టెంబర్ 30 లోగా ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్నీ, రాష్ట్ర ప్రభుత్వాన్నీ ఆదేశిస్తూ తీర్పు వెల్లడించింది.

# జర్నలిస్టుల సమస్యలు సానుకూలంగా పరిష్కరించండి

**-చిన్న పత్రికల సమస్యలు తక్షణం పరిష్కరించండి.**
**-కమీషనర్ ప్రియాంక కు టిఎస్ జెయు వినతి.**



**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

జర్నలిస్టులపై దాడులను నివారణ కోసం జర్నలిస్టుల దాడుల నివారణ కమిటీలను ఏర్పాటు చేయాలని కొరుతూ తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్ డిపార్ట్ మెంట్ (ఐ అండ్ పిఆర్) కమీషనర్ ప్రియాంకను కలిసి వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) రాష్ట్ర అధ్యక్షులు నారగొని పురుషోత్తం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియా ఎన్‌యుజె(ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, రాష్ట్ర కోశాధికారి పాపని నాగరాజు, రాష్ట్ర నాయకులు ముత్యం ముఖేష్ గౌడ్, అశోక్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించాలని, జర్నలిస్టుల కు ఇళ్ల స్థలాలు కేటాయించే విషయంలో ప్రభుత్వమే స్వయంగా జర్నలిస్టుల నుంచి దరఖాస్తులు స్వీకరించి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. అనేక సంవత్సరాలుగా చిన్న పత్రికలో ఎంప్యానల్ మెంట్ జరగకపోవడం వల్ల చిన్న పత్రికల యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే చిన్న పత్రికలను ఎంప్యానల్ మెంట్ చేయాలని, అదేవిధంగా ఏబిసిడి వర్గీకరణను తొలగించాలని వారు కోరారు. చిన్న పత్రికలతో పాటు మీడియాకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని వారు కోరారు.

# బనకచర్లను అడ్డుకుంటాం

**అక్షర విజేత, హైదరాబాద్:**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన గోదావరి-బనకచర్లను చట్టపరంగా అడ్డుకుంటామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రైతుల ప్రయోజనాలకు భంగం వాటిల్లకుండా చూడడమే తమ ముందున్న కర్తవ్యమని తేల్చి చెప్పారు. ఈ ప్రాజెక్టును నిర్మిస్తే తెలంగాణ ప్రాంత ప్రయోజనాలు ఏ విధంగా దెబ్బ తింటాయో బలమైన వాదనలు వినిపించి ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలువరిస్తామన్నారు. బుధవారం మధ్యాహ్నం హైదరాబాద్ ఎర్రమంజిల్ కాలనీలోని నీటిపారుదల శాఖ కేంద్ర కార్యాలయంలో ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు. నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్‌పాటిల్, ఈఎన్సీ మహమ్మద్ అంజద్ హుస్సేన్, డిప్యూటీ ఈఎన్సీ శ్రీనివాస్‌తోపాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.నీటిపారుదలశాఖలోకి సైనికాధికారులు

టన్నెల్ నిర్మాణాలలో అపారమైన అనుభవం కలిగిన ప్రముఖ సైనికాధికారులిద్దరిని నీటిపారుదల శాఖలోకి తీసుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి ఉత్తమ్ చెప్పారు. ఇటీవల రోహ్తంగ్, జోజిలా టన్నెల్ నిర్మాణంలో పనిచేసిన ఇద్దరు అధికారులను వినియోగించుకునేందుకు నీటిపారుదల శాఖ కసరత్తు చేస్తున్నదన్నారు. భారత సైన్యంలో ఇంజినీర్ ఇన్-చీఫ్‌గా పనిచేసిన జనరల్ హార్పల్ సింగ్‌ను రాష్ట్ర నీటిపారుదల శాఖకు సలహా దారుడిగా నియమించనున్నట్టు చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో పేరు గడించిన టన్నెల్ టెక్నాలజీ నిపుణులు కర్నల్ పరిక్షిత్ మెహ్రా జులైలో రాష్ట్ర నీటిపారుదల శాఖలో చేరనున్నారని తెలిపారు. అలాగే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజీలపై ఎన్డీఎస్ఏ ఇచ్చిన నివేదికపై సమీక్షించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పునరుద్ధరణ పనులకై ఎన్డీఎస్ఏ డిజైన్ కన్సల్టెంట్‌గా వ్యవహరిస్తుందన్నారు. పునరుద్ధరణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు వీలుగా ప్రతివారం సమీక్షిస్తూ ఎప్పటికప్పుడు తనకు నివేదికను సమర్పించాలన్నారు. కేంద్ర జలసంఘం సూచనలకు అనుగుణంగా పనులను వేగవంతం చేయాలనీ, డిండి ప్రాజెక్ట్ భూసేకరణ విషయమై సంబంధిత జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించాలని అన్నారు.

**ఆధునికంగా ఎస్ఎల్‌బీసీ పనులు**

శ్రీశైలం ఎడమ కాలువ (ఎస్ఎల్‌బీసీ)పనుల పురోగతిపై సమీక్షించిన మంత్రి, పునరుద్ధరణ పనుల కోసం అంతర్జాతీయ స్థాయి ఏజెన్సీలతో చర్చించి ప్రతిపాదనలు స్వీకరిస్తున్నామన్నారు. ఈమేరకు అధికారులకు ఆదేశాలు ఇచ్చామనీ, పనులను వేగవంతం చేసేందుకు ఖర్చుకు వెనకాడకుండా ముందుకు పోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. అదే సమయంలో నీటిపారుదల శాఖలో పెండింగ్‌లో ఉన్న పదోన్నతుల ప్రక్రియను పూర్తిచేయాలనీ, అనంతరం బదిలీల తంతును వెంటనే చేపట్టాలని సూచించారు. ప్రధాన



ప్రాజెక్టులలో పూడికతీత పనులపై ఆయన స్పందిస్తూ అనేక జలాశయాలు పూడికతో నిండినందున 20 నుంచి 25 శాతం మేర నీటిసామర్థ్యం తగ్గిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన జాతీయ మార్గదర్శకాలకు అనుగుణంగా మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. నాగార్జునసాగర్, నిజాంసాగర్ తదితర ప్రాజెక్టుల పూడిక తీత పనులపై ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేకంగా నాగార్జునసాగర్ పూడికతీత పనులను సత్వరం ప్రారంభించాలన్నారు. ఈవిషయమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సమాచారం అందించాలని అధికారులను సూచించారు. దేవాదుల ప్రాజెక్టు మూడో దశ పనుల పురోగతితో పాటు సీతారామ ప్రాజెక్టుకు ప్రస్తుతం కేటాయించిన నిధుల పరిమితులకు లోబడి అదనపు ప్యాకేజీలను రూపొందించే అంశాలపై అధికారులు దష్టి సారించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

**'సీఆర్ పాటిల్‌కు చెప్పాం'**

గోదావరి-బనకచర్ల ప్రాజెక్ట్‌తో తెలంగాణకు సంభవించనున్న ముప్పును సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి ఈ నెల 19న కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు సవివరంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను ఇచ్చామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించిన ప్రీ-ఫిజిబిలిటీ నివేదికను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించవద్దని కోరామన్నారు. ఈ ప్రాజెక్టును నిర్మిస్తే తెలంగాణ నీటి కేటాయింపులపై ప్రభావం పడుతుందనీ, దానిని దష్టిలో పెట్టుకుని నివేదికను తిరస్కరించాలని విజ్ఞప్తి చేసినట్టు వివరించారు. అందుకు స్పందించిన కేంద్ర మంత్రి పాటిల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్పించిన నివేదికను ఆమోదించలేదనీ, త్వరలోనే అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని మంత్రి వివరించారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో పుట్టుకొచ్చిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తే తెలంగాణ ప్రయోజనాలకు జరిగే నష్టంపై ఈ నెల 30న ప్రజాభవన్‌లో మధ్యాహ్నం మూడు గంటలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను ఏర్పాటు చేశామన్నారు.

# రైతు నేస్తం సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం



**అక్షర విజేత, కాప్రా:**

మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగ శేషు అధ్యక్షతన కాప్రా తహసీల్దార్ ఆఫీస్ ఎదురుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా స్వర్ణరాజ్ శివమణి మాట్లాడుతూ - ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాలమేరకు సియం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశామన్నారు. రైతు నేస్తం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా ను తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతల్లో డబ్బులు వేశారని తెలిపారు. రైతు భరోసా రైతుల కు వరమని, రైతు వ్యవసాయం చేయడానికి పెట్టుబడికి బయపడకుండా వెన్నుతట్టి రైతు భరోసా తో రైతుల ఖాతాల్లోకి డబ్బులు వేసి రైతుకు ఆసరాగా ప్రభుత్వం నిలబడినదని అన్నారు. ఇవాళ యావత్ తెలంగాణ రైతాంగం రేవంత్ రెడ్డి ని కొనియాడుతూ పాలభిషేకం చేస్తున్నారని అన్నారు. డివిజన్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు మాట్లాడుతూ - గత ప్రభుత్వం రైతులను పట్టించుకోకుండా అమలుకాని పథకాలను పెట్టి తెలంగాణ రైతాంగాన్ని మభ్యపెట్టి రైతుఆత్మహత్యలకుకారణమయ్యిందని కానీ ప్రస్తుత రేవంతన్న ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుపరుస్తూ రైతు గౌరవంగా వ్యవసాయం చేసుకోవడానికి రైతుభరోసా అందిస్తున్నారన్నారు.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ మాట్లాడుతూ - రైతు బిడ్డగా సియం రేవంత్ రెడ్డి వ్యవసాయం దండగ కాదు పండగ అని, దేశానికి అన్నం పెట్టే రైతే రాజని, సన్నబియ్యం పండించిన రైతులనుండి సన్న బియ్యం కొని వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తూ పేదింటి బిడ్డ ఆకలితో పస్తులుండకుండా సన్నబియ్యంతో పేదోడి ఆకలి తీర్చుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలోమేడ్చల్-మల్కాజిగిరి జిల్లా యస్సిసెల్ అధ్యక్షులు పత్తికుమార్ ,మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఏఎంసి మాజీ డైరెక్టర్ కొబ్బనూరి నాగరాజు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు పి పవన్ కుమార్, పడమటి మల్లారెడ్డి, రాకేష్ యాదవ్, శ్రీధర్ రెడ్డి, నరేందర్ గౌడ్, జి సత్యనారాయణ, టి శ్రీహరి, ఆకుల సంతోష్, సతీష్ యాదవ్, సంతోష్ చారి, తోటకూర శ్రీకాంత్, షాబుద్దీన్, నాగరాజు యాదవ్, సాయి యాదవ్, డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, మనోజ్ కుమార్, విజయ్ కుమార్, అభి, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్పీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ చైల్డ్ ఉమెన్ శాఖ మంత్రి సీతక్కకు ఆర్‌పిల సమస్యలను పరిష్కరించాలంటూ వినతిపత్రం అందజేసిన ఆర్‌పిలు అన్నపర్తి రాణి**





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

తెలంగాణ పట్టణ పేదరిక నిర్మూలన సంఘం మెప్మా సంస్థ లో పనిచేస్తున్న ఆర్పీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సూర్యాపేట ఆర్పీల సంఘం జిల్లా అధ్యక్షురాలు అన్నపర్తి రాణి ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివాసి శిక్షణ తరగతులకు హాజరైన పంచాయతీరాజ్ చైల్డ్ ఉమెన్ శాఖామంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసి ఆర్పీల సమస్యలను పరిష్కరించాలంటూ వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా మంత్రి సీతక్కకు ఆర్పీల విషయాలను తెలియజేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆర్పీలు సుమారుగా 6 వేల మంది ఆర్పీలుగా పని చేస్తున్నారని ప్రభుత్వం వారికి నెలకిఆరువేల రూపాయలు నెలకు జీతం అందిస్తున్నారని ఇప్పుడున్న పరిస్థితుల్లో 6000 రూపాయలతో కుటుంబం గడవాలంటే ఆర్పీల చాలీచాలని జీవితాలతో అరకొర పరిస్థితి నిర్వహిస్తున్న ఆర్పీల కుటుంబ జీవనం సాగాలంటే ఎంతో గండంగా ఉందని వారు మంత్రి సీతక్కకు మొరపెట్టుకున్నారు అదేవిధంగా ఆర్పీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆర్పి లకు హెల్త్ కార్డులు పే స్కేలు 18 వేల రూపాయలు అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖలో ఇంద్ర మహిళ నిర్మాణంలో నిరుపేదలైన ఆర్పి లను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని మంత్రి సీతక్కను కోరారు ఈ కార్యక్రమంలో ఆర్పీలు మంత్రాల పద్మ, గోనే విజయమ్మ,రహేన, కప్పల పద్మ,ఎస్ కే మీరా, పల్స విజయ,తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా అవగాహన

**జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు పాఠశాల కళాశాలల్లో మాదక ద్రవ్యాల దుర్వినియోగం గురించి వ్యాస రచన పోటీలు నిర్వహించిన పోలీస్ అధికారులు**

**జిల్లా ప్రజలు యువత ప్రతి ఒక్కరు భాగస్వామ్యులై భావితరాలకు మంచి సమాజాన్ని అందిద్దాం**

**జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపిఎస్**

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**



మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా నిర్మూలనే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు గంజాయి మాదక ద్రవ్యాల దుర్వినియోగం నిర్మూలనకై జిల్లా ప్రజలు యువత కృషి చేయాలనీ ఎస్పీ పిలుపునిచ్చారు భావితరాలకు మంచి సమాజాన్ని అందించాలన్న సదుద్దేశ్యంతో జూన్ 26 యాంటీ డ్రగ్ డే ను పురస్కరించుకొని వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగా బుధవారం రోజు జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల దుర్వినియోగం వాటి వల్ల కలిగే నష్టాల గురించి జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాల కళాశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు స్లోగన్ రైటింగ్ డ్రాయింగ్ టెస్ట్ నిర్వహించినట్లు తెలిపారు యువత మాదక ద్రవ్యాల దుర్వినియోగం వలన కలిగే నష్టాలను గుర్తెరగాలని మత్తులో జీవితాలకు చిత్తవుతాయని గుర్తించాలని అన్నారు .

జిల్లాలో ఎవరైన గంజాయి వంటి ఇతర మాదక ద్రవ్యాలను వినియోగించిన అక్రమ రవాణా చేసినా వినియోగించినట్లు గుర్తించినట్లైతే వెంటనే 1908 లేదా 8712670551 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడుతాయని ఎస్పీ తెలియజేశారు

## గుమ్మిర్యాల్ గ్రామలో చైన్ స్నాచింగ్ కలకలం



**అక్షరవిజేత, ఏర్గట్ల :**

మండలంలోని గుమ్మిర్యాల గ్రామంలో పట్టపగలు చైన్స్ స్నాచింగ్ కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన నేరెళ్ల సాయవ్వ వృద్ధురాలు మధ్యాహ్నం 2:30ప్రాంతంలో తన ఇంటి ఆరు బయట సేద తీరుతుండగా బైక్ పై వచ్చిన ఇద్దరు దుండగులు ఒకరు బైక్ పై ముందుకెళ్లగా వెనకాల కూర్చున్న వ్యక్తి కొద్ది దూరం నుంచి నడుచుకుంటూ వచ్చి నేరెళ్ల సాయవ్వ మెడలో నుంచి రెండున్నర తులాల బంగారు గొలుసు అపహరించుకుని బైక్ పై పరారయ్యారు. చుట్టుపక్కల ఎవరూ లేకపోవడంతో వృద్ధురాలు అరుస్తుండగా యువకుడు దుండగులను కొద్ది దూరం వెంబడించిన ఫలితం లేకపోయింది. పోలీసులకు సమాచారం తెలపడంతో ఏర్గట్ల ఏఎస్ఐ లక్ష్మణ్ నాయక్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## తిర్యాని అడవుల్లో పులి సంచారం

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**



రెబ్బెన కొమరం భీం జిల్లా తిర్యాని మండలంలోని కైరిగూడ ఓపెన్ కాస్ట్ గడలపల్లి రహదారి తో పాటు సింగరేణి పునరావాస కాలనీ చోపిడి ఆరెగూడ రాజుల గుట్ట పరిసర ప్రాంతాల్లో పులి సంచరిస్తున్నట్లు అటవీ అధికారులు తెలిపారు. వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లేవారు జాగ్రత్తగా ఉండాలని అటవీ అధికారులు సూచించారు.

## దాడిని ఖండించిన జర్నలిస్టులు

### వెంకటాపురం తాసిల్దార్‌కి వినతి పత్రం అందజేత

**అక్షర విజేత వెంకటాపురం నుగురు:**



వెంకటాపురం మండలంలోని జర్నలిస్టులు. ఆర్‌ఎంబి గెస్ట్ హౌస్ ప్రాంగణంలో ములుగు జిల్లా తడ్వాయి మండల రిపోర్టర్ పై దాడికి నిరసనగా ప్రింట్ %c% ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు సమావేశమై తీవ్రంగా ఖండించారు. అవినీతి అక్రమాలను వెలుగులోకి తీసుకొస్తే పాత్రికేయులపై రాజకీయ పార్టీల ముసుగులో ఉన్న రౌడీల దాడులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. జర్నలిస్టులపై దాడులను నివారించేందుకు ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ దాడులు జర్నలిస్టుల పై ఇలాగే కొనసాగితే ప్రజలకు మరియు ప్రభుత్వానికి వారధిగా ఉండే పాత్రికేయులకు అపార నష్టం ఉండే ప్రమాదం ఉందని జర్నలిస్టులు అందరూ ముక్తకంఠంతో ఖండించారు. అనంతరం. అతిథి గృహం నుండి ర్యాలీగా బయలుదేరి తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో వెంకటాపురం జర్నలిస్ట్ లు బాచినేని ప్రవీణ్ కుమార్, కలకోట. సంతోష్ కుమార్, ఎస్ సత్యనారాయణ, రాజేంద్రప్రసాద్, హరికృష్ణ, అశోక్, తదితరులు పాల్గొన్నారు

# భక్తులతో కిటకిటలాడిన శివంపేట బగలాముఖి శక్తిపీఠం!

- అమ్మవారి ఉపాసకులు శాస్తుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు!
- భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన బైరు ప్రమోద్ రెడ్డి సంధ్యారాణి దంపతులు.!
- భక్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ట్రస్ట్ సభ్యులు పబ్బ మహేష్ గుప్త.!!



**అక్షర విజేత, శివంపేట.**

శివ్వంపేట మండల కేంద్రంలో కొలువై వెలసిన భగలాముఖి శక్తిపీఠం అమ్మవారి ప్రీతివంతమైన రోజు అమావాస్య కావడంతో దేశ నలుమూలల నుంచి పలు రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున రావడంతో భక్తులతో ఆలయ ప్రాంగణమంతా కిటకిటలాడింది. అమావాస్య సందర్భంగా భగలాముఖి శక్తిపీఠం ఆలయంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ వేద పండితుల ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో గల యాగశాలలో ప్రత్యేక యజ్ఞం నిర్వహించి భగలాము ఖి అమ్మవారికి అర్చన మహా మంత్ర హవనం మహా పూజ విశేషపూజలు పంచామృతాలతో అభిషేకం ఆ రిద్రార్చన హవనం, పూర్ణాహుతితో పూజలు ముగించారు, వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు మరియు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయానికి వచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశామని ఆలయ ట్రస్ట్ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ నేటి సమాజంలో నేను బాగుండకున్న పరవాలేదు కానీ ఇంకొకరు బాగుండకుంటే బాగుండని చెడు కోరే మన శత్రువులు ఉన్నారని శివ్వంపేట భగలాముఖి అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు వారి శత్రువుల నాలుకలు పట్టుకొని శత్రువు యొక్క చెడు మాటలను మనకు నష్టం కలిగించే మాటలను స్తంభింపజేసి భక్తులకు ఎలాంటి ప్రతి బాధలు కలగకుండా వాటిని తొలగింపజేసే శత్రుకారిని స్తంభ దేవత శ్రీ భగలాముఖి అమ్మవారిని భగలాముఖి వ్యవస్థాపకులు ట్రస్ట్ అధ్యక్షులు బగలాముఖి ఉపాసకులు వెంకటేశ్వర శర్మ అన్నారు అమ్మవారిని దర్శించిన భాగ్యం వల్ల కలిగే మోక్ష ఫలితాలను పుణ్యఫలితాలను భక్తులకు వివరించారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

### భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన బైరు ప్రమోద్ రెడ్డి సంధ్యారాణి దంపతులు

బగలాముఖి ఆలయ దర్శనానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం బైరు ప్రమోద్ రెడ్డి సంధ్యారాణి దంపతులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో, ఈ కార్యక్రమంలో బైరు ప్రమోద్ రెడ్డి సంధ్యారాణి దంపతులు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పదని బగలాముఖి అమ్మవారి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా , కార్పొరేషన్ చైర్మన్ మట్టం బిక్షపతి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ , జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్,మండల బి ఆర్ఎస్ నాయకులు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ముదిమాణిక్యం ఎక్స్ రోడ్డు వద్ద ఇసుక ట్రాక్టర్ ,కారు ఢీ.

**అతివేగమే ప్రమాదానికి కారణమంటున్న స్థానికులు**



**అక్షర విజేత:చిగురుమామిడి:**

ట్రాక్టర్ కారు ఢీకొన్న సంఘటన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామ ఎక్స్ రోడ్ వద్ద చోటుచేసుకుంది.వివరాలలోకి వెళ్తే రామంచ మోయతుమ్మెద వాగు నుండి మండలం లోని వివిధ గ్రామాలకు తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ఎక్స్ రోడ్ వద్ద అతివేగంతో వస్తు కరీంనగర్ నుండి కోహెడ వెళ్తున్న కారు రెండు అతివేగంతో ఢీకొన్నాయి.ఈ ప్రమాదంలో రెండు వాహనాలు డ్యామేజ్ కాగా, అందులో ప్రయాణిస్తున్న వారికి త్రుటిలో ప్రమాదం తప్పింది.గతంలోనూ వాహనాలు బోల్తా పడిన సంఘటనలతోపాటు ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి.ఇలాంటి సంఘటనలు చూస్తే రోడ్డు ఎక్కాలంటే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.అనుభవం లేని డ్రైవర్లు, లైసెన్స్ లేని వ్యక్తులలు ట్రాక్టర్ నడపడం ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్లకు వందలాది ట్రాక్టర్లు ఇసుక రవాణా చేస్తుండడంతో ఏ వాహనం ఎటు వెళ్తుందో తెలియక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇసుక ట్రాక్టర్ డ్రైవర్లు చెవిలో ఎయిర్ ఫోన్స్, ఫోన్ బ్లూటూత్,పెట్టుకుని మరీ డ్రైవింగ్ చేస్తున్నాడంతో వెనకాల వచ్చే వాహనాలను పసిగట్టలేకపోతున్నారు. పోలీసులు రెవెన్యూ అధికారులు ఇప్పటికైనా ట్రాక్టర్ యజమాన్యాలకు డ్రైవర్లకు అవగాహన కల్పించి ఎలాంటి ప్రమాదాలు జరగక ముందే అన్ని చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## టైలర్ ఏలే శంకర్ దాస్ కు కన్నీటి వీడ్కోలు

**తెలంగాణ టైలర్ అండ్ ఎంబ్రాయిడింగ్ వర్కర్స్ కోఆపరేటివ్ సొసైటీ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ అజీమ్**



**అక్షర విజేత మహేశ్వరం**

మహేశ్వరం గ్రామానికి చెందిన టైలర్ ఏలే శంకర్ దాస్, స్వర్గస్తులైనారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన తెలంగాణ టైలర్ అండ్ ఎంబ్రాయిడింగ్ వర్కర్స్ కోఆపరేటివ్ సొసైటీ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ అజీమ్ . రాష్ట్ర ఉపాధ్యక్షులు మీర్ అకరమ్ అలీ . రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ షేక్ హాజీ బాబా . మహేశ్వరం గ్రామ టైలర్ కమిటీ అధ్యక్షులు తాళ్ల నాగలింగం . ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ . ప్రధాన కార్యదర్శి ఆయిళ్ల రఘు గౌడ్ . కార్యదర్శి ఆకుల మల్లేష్ . కోశాధికారి ముప్పారం శ్రీనివాస్ చారి . ఉప కోశాధికారి పడకంటి లక్ష్మయ్య . గ్రామ టైలర్ కమిటీ సభ్యులు. ఏరువా బాబు . మొహమ్మద్ ఉస్మాన్ . యాదయ్య . ఆకుల శివ . మునావత్ భాస్కర్ నాయక్ . తల్లోజి శ్రావణ్ చారి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మల అభినందన సభను విజయవంతం చేయండి



**అక్షర విజేత: చిగురుమామిడి:**

వరంగల్ జిల్లాలోని కీర్తి గార్డెన్ భద్రకాళి దేవాలయం ఎదురుగా విశ్వకర్మల అభినందన సభ ను జులై 7న నిర్వహించడం జరుగుతుందని విశ్వకర్మల రాష్ట్ర సహాయ కార్యదర్శి కొత్తపెల్లి సత్యనారాయణ అలాగే విశ్వకర్మల మండల ఆధ్యక్షులు శ్రీ రామోజీ రాజ్ కుమార్ సంయుక్తంగా మాట్లాడారు బుధవారం చిగురుమామిడి మండల కేంద్రంలో అభినందన సభ కరపత్రిక ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ జాతీయ నాయకులు ఆచార్య రాచమల్ల పున్నమ్మచార్యులు ఆదేశాల మేరకు అలాగే తెలంగాణలోని విశ్వకర్మ కుటీర పరిశ్రమకు సబ్సిడీ విద్యుత్ 5 హెచ్పి నుండి 25 హెచ్పి వరకు సబ్సిడీ సాధించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కి వీరితోపాటు మంత్రి వర్గానికి విద్యుత్ అధికారులకు అభినందన సభ ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు దానికి సంబంధించిన కరపత్రను ఆవిష్కరించడం జరిగిందని అన్నారు విశ్వకర్మలు భారీ సంఖ్యలో పాల్గొని విశ్వకర్మల అభినందన సభను విజయవంతం చేయవలసిందిగా కోరారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు అనువోజు బాలకృష్ణ ఆచారి, చిగురుమామిడి గ్రామ శాఖ అధ్యక్షులు పోలోజు సదాచారి, కార్యదర్శి జనార్ధన చారి, విశ్వకర్మలు సుధాకర్, సదాచారి, వెంకటరమణ, కుమారస్వామి, చిరంజీవి, రాజయ్య, రమేష్, సత్తయ్య, నరేష్, అభిషేక్, చంద్రకళ, రత్నవ్వ, అంజలి, తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన



**అక్షర విజేత మల్యాల కొండగట్టు**

యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ లో భాగంగా మల్యాల మండలం క్రాస్ రోడ్ వద్ద గల ఎన్ఎస్వి పాఠశాలలో విద్యార్థులకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో విద్యార్థులతో డ్రగ్స్ కి సంబంధించి స్లొగన్స్ అండ్ చిత్రాలను వేయించి డ్రగ్స్ పట్ల అవగాహన కల్పించారు.బంధువులు మరియు ఇంటి చుట్టుపక్కల వాళ్ళే కూడా డ్రగ్స్ వాడడం వల్ల కలిగే కలిగే నష్టాలను వివరించాలని తెలిపారు.

## పిసా గ్రామ సభ అబ్బాయి గూడెం గ్రామం లోనే నిర్వహించాలి

**ఎంపిడివోకి వినతి పత్రం అందుజేసిన గ్రామస్థులు**



**అక్షర విజేత. వెంకటాపురం నూగు రు.**

వెంకటాపురం మండలంలోని అబ్బాయి గూడెం గ్రామంలో పీసా గ్రామసభ ను, పేసా గ్రామసభ యాక్టు ప్రకారం, తమ గ్రామం లోనే జరిపించాలని అన్నారు. గతం లో జరిగిన అబ్బాయి గూడెం పీసా గ్రామ సభలో మొర్రవానిగూడెం గ్రామానికి చెందిన కొంతమంది గ్రామస్తులు, ఆయా సొసైటీ సభ్యులు అక్కడికి రావడం వల్ల గొడవలు జరిగాయని వారు తెలిపారు. మరల అబ్బాయి గూడెం గ్రామస్తుల అభ్యంతరాల మేరకు అబ్బాయి గూడెం గ్రామంలో పేసా గ్రామ సభ నిర్వహించడం జరిగిందని, ఈ పీసా గ్రామ సభలో అబ్బాయి గూడెం గ్రామస్తులమంతా వేరే సొసైటీ సభ్యులను వ్యతిరేకించామని, అధికారులు అబ్బాయి గూడెం పేసా గ్రామ సభను వాయిదా వేయడం జరిగిందని అన్నారు. అబ్బాయి గూడెం పేసా గ్రామ సభను , అబ్బాయి గూడెం గ్రామం లోనే నిర్వహించాలని ప్రజలు కోరారు.ఈ యొక్క అబ్బాయి గూడెం పేసా గ్రామ సభకు, అబ్బాయి గూడెం ప్రజలు మాత్రమే పాల్గొనాలి, ఇతర గ్రామస్తులు, ఇతర సొసైటీ సభ్యులు, అబ్బాయి గూడెం పేసా గ్రామసభలో పాల్గొనకుండా చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు.పేసా గ్రామ సభ యాక్టు ప్రకారం మాత్రమే అబ్బాయి గూడెం పేసా గ్రామసభ ను నిర్వహించాలి,అబ్బాయి గూడెం పేసా గ్రామసభ ను మరొక లాగా నిర్వహించకూడదని, పేసా చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని వెంకటాపురం ఎంపీడీ వో రాజేంద్రప్రసాద్ కి అబ్బాయి గూడెం గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు.

## బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన ఎంపి అరవింద్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

ఈ నెల 29న నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ మైదానంలో జరిగే పసుపు బోర్డు రైతుల బహిరంగ సభ జరిగే స్థలాన్ని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ పరిశీలించారు. నిజామాబాద్ నగరంలోని పాలిటెక్నిక్ మైదానంలో భారీ ఎత్తున తరలివచ్చే రైతులతో నిర్వహించనున్న ఈ భారీ బహిరంగ సభ ఏర్పాట్లను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, జాతీయ పసుపు బోర్డు ఛైర్మన్ పల్లె గంగారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్ తో కలిసి బుధవారం సాయంత్రం పరిశీలించారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జాతీయ పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభం సందర్భంగా రైతుల సమ్మేళనం (బహిరంగసభ) నిర్వహించతలపెట్టారు. ఈ భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా పాల్గొననున్నందున భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. వారి వెంట నిజామాబాద్ ఎసిపి రాజా వెంకటరెడ్డి, అధికారులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎలిమినేడు గ్రామంలో వ్యవసాయ పాలాభిషేకాలు రైతు సంబరాలు.

కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎలిమినేడు గ్రామంలో వ్యవసాయ పాళాభిషేకాలు రైతు సంబరాలు చేయడం జరిగింది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డిరంగారెడ్డి ఆదేశాల మేరకు ఎలిమినేడు గ్రామంలో సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల యాదగిరి, మంచిరెడ్డి వెంకట్ రెడ్డి, గట్టు జంగయ్య, పొగాకు స్వామి, గట్టు భాష, చంద్రశేఖర్ రెడ్డి, గోపాల్, శ్రీశైలం, గజ్జల శివశంకర్, ఆర్కసురేష్, గణేష్ జలంధర్, మహేందర్, హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలి

**త్వరలో జరుగు స్థానిక సంస్థల ఎన్నికలకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి**

**ఆన్లైన్ గేమ్స్,ఆన్లైన్ బెట్టింగ్ వాటిపై నిఘా పెంచాలి**

**పోలీస్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ ఐపిఎస్**





అక్షర విజేత గజ్వేల్:

వార్షిక తనిఖీల్లో భాగంగా కుకునూరుపల్లి,బేగంపేట పోలీస్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ ఐపిఎస్.పోలీస్ స్టేషన్ ల చుట్టూ పరిసర ప్రాంతాలను,సీజ్ చేసిన వాహనాలను,రిసెప్షన్ రికార్డ్,రైటర్ రూమ్ పరిశీలించారు.అనంతరం పోలీసు సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.పోలీస్ స్టేషన్లో వివిధ కేసులలో ఉన్న వాహనాల యొక్క అడ్రస్ తెలుసుకుని సంబంధిత యజమానులకు త్వరగా అప్పగించాలని సంబంధిత ఎస్ఐలకు సూచించారు.త్వరలో జరుగు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.ప్రజల రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు.ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించాలి అన్నారు.ఇసుక,జూదం, పిడిఎస్ రైస్,అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలని సూచించారు.పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు,పోలీస్ స్టేషన్ రికార్డ్స్,సిడి ఫైల్స్,తనిఖీ చేశారు.ప్రతి రికార్డ్ అప్డేట్ ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించారు.కుకునూరుపల్లి,బేగంపేట పోలీస్ స్టేషన్లో రికార్డ్స్ సిసిటిఎన్ఎస్ డాటా అప్డేట్ ఉన్నందున అధికారులను సిబ్బందిని అభినందించారు.పోలీస్ సిబ్బంది యొక్క సమస్యలు అడిగి తెలుసుకుని ఏవైనా సమస్యలు ఉంటేనే వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.పోలీస్ అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నీతి నిజాయితీగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.(విపిఓ) విలేజ్ పోలీస్ ఆఫీసర్ కేటాయించిన గ్రామాలకు కేటాయించిన వార్డులకు తరచుగా సందర్శిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలని సూచించారు.విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని ఉదయం సాయంత్రం విసేబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు.సిబ్బంది విధి నిర్వహణతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు.సమయం దొరికినప్పుడల్లా వాకింగ్ రన్నింగ్ యోగా చేస్తూ ఉండాలని తెలిపారు.ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అవసరమైన ప్రదేశాలలో బ్లాక్ స్పాట్స్ వద్ద ఆర్ అండ్ బి అధికారుల సమన్వయంతో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసిపి నర్సింలు,తొగుట సిఐ లతీఫ్,కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్,బేగంపేట ఎస్ఐ మహిపాల్ రెడ్డి తొగుట ఎస్ఐ రవికాంత్ రావు,సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ,ఎస్బి ఇన్స్పెక్టర్లు శ్రీధర్ గౌడ్,కోర్టు మానిటర్ ఎస్ఐ రాజేష్,ఏఎస్ఐలు గదీశ్వర్,మధుసూదన్,సువర్ణ,ప్రేమ్ రాజ్,హయూబ్ ఖాన్,పోలీస్ స్టేషన్ల సిబ్బంది,సీసీ నితిన్ రెడ్డి,పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మల్యాలలో రైతు భరోసా విజయోత్సవం సంబరాలు



అక్షర విజేత మల్యాల కొండగట్టు

మల్యాల మండల కేంద్రంలోని అంగడి బజార్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు భరోసా విజయోత్సవం సంబరాలు బుధవారం టపాసులు పేల్చి సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా రైతు సంక్షేమం విషయంలో రాజీ పడకుండా పెట్టుబడి సాయం అందించారంటూ సీఎం రేవంత్,ఎమ్మెల్యే చొప్పదండి మేడిపల్లి సత్యం లకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో దొంగ ఆనందరెడ్డి,ముత్యం శంకర్ గౌడ్,బత్తిని మల్లేశ్వరిశ్రీనివాస్ గౌడ్,చందు,వెల్మ లక్ష్మారెడ్డి,దారం ఆదిరెడ్డి,మ్యాక లక్ష్మణ్,శనిగరపు తిరుపతి,నాగులపేట సంజీవ్, కొండ బత్తిని అనిల్, కటకం వినయ్,నక్క అనిల్,కంచర్ల లక్ష్మణాచారి,నేరెళ్ల సతీష్ రెడ్డి,బివి రమణ,శ్రీ కోటి శ్రీకాంత్,ఎండి. ఇమామ్,సంత ప్రకాష్ రెడ్డి,బాలే శ్రీనివాస్,మర్రి లక్ష్మణ్,వీరభత్తిని పృథ్వీరాజ్,కోరెపు వెంకటేష్,బండి రవి,కంటే అరుణ్ పాల్గొన్నారు.

## అమెజాన్ కంపనినీ సందర్శించిన ఐఎన్టీయుసి కార్మిక శాఖ అధ్యక్షులు



అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం, బేగరి కంచ గ్రామంలో అమెజాన్ కంపనీలో భూములు కోల్పోయిన కుటుంబాల నిరుద్యోగ, యువతీ, యువకులకు, అమెజాన్ కంపనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, అమెజాన్ కంపనీ యాజమాన్యానికి మహేశ్వరం నియోజకవర్గం ఐ ఎన్ టీ యు సి కార్మిక శాఖ అధ్యక్షులు నడికూడ శివ,వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కంపెనీ ఎచ్ ఆర్ స్పందించి రెండు రోజుల్లో ఉద్యోగ నియామకాలు చెపడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువతీ, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదామును తనిఖీ చేసిన కలెక్టర్



అక్షర విజేత,అల్లూరి జిల్లా, పాడేరు :

అల్లూరి సీతారామరాజు జిల్లా (పాడేరు) ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో గల ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా బుధవారం ఆయన గోదాములను సందర్శించి అక్కడ పరిస్థితిని గమనించారు. గోదాములకు వేసిన సీళ్లను ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించి. అనంతరం పర్యవేక్షణ రిజిష్టరులో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. గోదాముల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశిస్తూ, ఏర్పాట్లపై పరిశీలించి అధికారులకు పలు సూచనలు, మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.పద్మలత తహసీల్దార్ వి త్రినాద్ నాయుడు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నతనడకన కొనసాగుతున్న ఏకన్నా గూడెం. వద్ద కుంగిన బ్రిడ్జి పనులు



అక్షర విజేత. వెంకటాపురం. నూగురు.

ములుగు జిల్లా వెంకటాపురం మండలం లోని ఏ కన్నగూడెం గ్రామం వద్ద కుంగిన బ్రిడ్జి పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి.-ఆర్టిసి రవాణా ఆగడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.చిన్న వర్షం వస్తేనే ఆర్టిసి బస్సులు తిరగడం లేదు పెద్ద వర్షం వస్తే ప్రయాణికుల పరిస్థి ఏంటి. ఇట్లా ఐతే గమ్యం చేరేదెన్నడు.. వందల సంఖ్యలో ఇసుక లారీలు తిరగడంతో ఉన్న కాస్త రోడ్డుకూడ బురదతో దిగబడుతున్న వైనం గంటల కొద్దీ ట్రాఫిక్ జామ్ సతమత మవుతున్న ప్రయాణికులుప్రైవేటు ఆటోల బాదుడు ఎక్కడ ఎక్కినా వంద నుండి రెండు వందల రూపాయలు డిమాండ్ అత్యవసర సమయంలో ప్రాణాలు పోవడం తప్ప మరోదారి కనిపించని పరిస్థితి ఎటువైపు వెళ్ళాలో దిక్కుతోచని పరిస్థితుల్లో ప్రజలు అగ్రం వ్యక్తం చేస్తున్నారు.బ్రిడ్జి కుంగి సుమారు అరునెలలు గడుస్తున్న నేటికీ పూర్తి కానీ పరిస్థితి అధికారుల అలసత్వం కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుంది. అధికారులు మొద్దనిద్ర విడి సాధ్యమైనంత త్వరగా బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి అందుబాటులో కి తీసుకు రావాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## మాదకద్రవ్యాల (మత్తు పదార్థాల) నిర్మూలనపై అవగాహన



అక్షర విజేత ,రాయికల్ :

యువత, విద్యార్థులు మత్తు పదార్థాలతో జీవితాలు నాశనం చేసుకోవద్దని రాయికల్ ఎస్సై సి.హెచ్. సుధీర్ రావు అన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన కార్యక్రమంలో భాగంగా రాయికల్ మండల కేంద్రంలో ని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాయికల్ ఎస్సై సుదీర్ రావు పాల్గొని మాట్లాడుతూ యువత విద్యార్థులు మత్తు పదార్థాలతో జీవితాలను నాశనం చేసుకోవద్దని మాదకద్రవ్యాల వినియోగాన్ని నిరోధించేందుకు ప్రజల్లో అవగాహన కొరకు పాఠశాల విద్యార్థులతో నిర్వహించామని అన్నారు. యువత కు మత్తు పదార్థాల ముప్పు గురించి అవగాహన కల్పించి, ఆరోగ్యకరమైన జీవితాన్ని ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాల దోహదపడతాయన్నారు . మాదకద్రవ్యాలు వినియోగిస్తే చట్టపరమైన శిక్షకు లోనవుతారని ఎస్సై సి.హెచ్. సుధీర్ రావు అన్నారు. విద్యార్థులు మాదకద్రవ్యాల నిర్మూలన నినాదాలతో కూడిన పోస్టర్లను, చిత్రాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి పాఠశాల డైరెక్టర్ జే. తిరుపతిరావు విద్యార్థిని, విద్యార్థులు,ఉపాధ్యాయులు, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలణ మనందరి బాధ్యత

**విద్యార్థులకు యాంటీ డ్రగ్స్ మండల స్థాయి వ్యాస రచన పోటీలు**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న మర్కూక్ ఎస్సై దామోదర్**



అక్షర విజేత గజ్వేల్:

డ్రగ్స్ నిర్మూలన మనందరి బాధ్యత అని డ్రగ్స్ మాదక ద్రవ్యాలపై అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ పైన పైలెట్ ప్రాజెక్టుగా ఈనెల 20- 26 వ తారీకు వరకు డ్రగ్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తూ పరిపరి విధముల కార్యక్రమాలను చేపడుతున్నామని సమాజాన్ని ఆడపిల్లల్ని మనమే సంరక్షించాలని మర్కూక్ ఎస్సై దామోదర్ అన్నారు.యాంటీ డ్రగ్స్ మండల స్థాయి వ్యాస రచన పోటీలు బుధవారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్కుక్ లో యాంటీ డ్రగ్స్ వారోత్సవాలలో బాగంగా డ్రగ్స్ రహిత సమాజం విద్యార్థుల పాత్ర పై విద్యార్థులకు వ్యాస రచన పోటీలు మండల స్థాయిలో ఏర్పాటు చేయబడినది.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకట రాములు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ డ్రగ్స్ రహిత సమాజం కోసం పెద్ద ఎత్తున కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మర్కుక్ మండల సబ్ ఇనస్పెక్టర్ ఆఫ్ పోలీస్ దామోదర్ పాల్గొన్నారు.వ్యాస రచన పోటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామరకుంట విద్యార్థి సిందుజ ప్రథమ స్థానంలో రాగా,ద్వితీయ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్కుక్ విద్యార్థి దీపక్,జూనియర్ విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్కుక్ సమ్మిత ప్రథమ స్థానంలో రాగా,చందన ద్వితీయ స్థానంలో ప్రాథమికోన్నత పాఠశాలనుండి గెలుపొందారు.గెలుపొందిన వారికి ముఖ్య అతిథిల చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశం,లతి సైదా,బాలకృష్ణ, పిఆర్ టి యు మండల శాఖ అధ్యక్షులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు రామకృష్ణ రెడ్డి,వెంకటయ్య,గణేష్,రమణ,తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నియంత్రణ ప్రతి ఒక్కరు బాధ్యత

**వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.**

అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

వనపర్తి జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా నియంత్రించేందుకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.జూన్ 20 నుంచి 26 జిల్లాలలో వరకు నిర్వహిస్తున్న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం మరియు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తో కలిసి డ్రగ్స్ నిర్మూలన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రసంగిస్తూ జిల్లాలో యువత మాదక ద్రవ్యాల వినియోగం బరిన పడకుండా తల్లిదండ్రులు అధ్యాకులు. సమాజంలో ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని సూచించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల రవాణా జరగకుండా పోలీస్ యంత్రాంగం గట్టి నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. మాదక ద్రవ్యాల వినియోగం మరియు రవాణా పై జిల్లా ప్రజలకు అవగాహన కల్పించేందుకు జూన్ 26న ఉదయం 7:00 కు వనపర్తి స్థానిక బాయ్స్ జూనియర్ కళాశాల మైదానం నుండి పాలిటెక్నిక్ భారి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలపారు. ఈ ర్యాలీలో యువత పెద్ద ఎత్తునపాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్. జిల్లా సంక్షేమ శాఖ అధికారియాలు సుధారాణి. తదితరులు ఉన్నారు.



## వరకట్న కేసు నమోదు

అక్షర విజేత మల్యాల కొండగట్టు




మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన కాసర్ల హన్విక,(తాడుకా సాత్విక) ను భర్త కాసర్ల కళ్యాణ్ మరియు అతని కుటుంబ సభ్యులు కలిసి అదనపు కట్నం తీసుకురావాలని శారీరకంగా మరియు మానసికంగా వేధించారని,అదనపు కట్నం తీసుకురాకుంటే చంపేస్తామని బెదిరించినారాని, పిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

## గురువులను సన్మానించిన విద్యార్థి రామకృష్ణ

మంచి విద్యను అందించి పదవతరగతి ఉత్తీర్ణతకు కారకులు
ఇలాంటి ఆనవాయితీ విద్యార్థి రామకృష్ణకే దక్కిందన్న గురువులు



**అక్షర విజేత గజ్వేల్ :**

విద్యా బుద్ధులు చెప్పి తనను ప్రయోజకునుగా తీర్చి దిద్దిన 10వ తరగతి విద్యార్థి రామకృష్ణ ప్రగతి స్కూల్ విద్యా సంస్థల చైర్మన్ అంబదాస్, ప్రిన్సిపాల్ రహమత్ ఉపాధ్యాయులను బుధవారం నాడు ఘనంగా సన్మానించి కృతజ్ఞత భావాన్ని చాటి చెప్పాడు. నాకు విద్యా బుద్ధులు చెప్పి మంచి భోదనతో జీవితంలో మంచి మార్గం వైపు నడవడానికి సరైన మార్గాన్ని చూపి పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించడానికి గురువులే కారణం అన్నారు విద్యార్థి. వారు చూపించిన ప్రోత్సాహంతో భవిష్యత్తులో తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకొస్తానన్నారు.ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థి మమ్మల్ని గుర్తుంచుకొని సన్మానించడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఇప్పటి వరకు ఇలాంటి మంచి ఆనవాయితీ విద్యార్థి రామకృష్ణకే దక్కుతుందన్నారు. విద్యార్థి ఎదుగుదల గురువులకే ఆనందంగా ఉంటుందని విద్యార్థి రామకృష్ణను 2024 -2025వ బ్యాచ్ కు చెందిన విద్యార్థిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి తండ్రి శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు,సామాజిక కార్యకర్త సాధక్ పాషా,పిఈటీ లక్షణ్ పాల్గొన్నారు.

# వచ్చే 6 నెలలలో ప్లాన్ అఫ్ యాక్షన్

డ్రగ్స్ నియంత్రణ ను ప్రతిఒక్కరు కఠినంగా నియంత్రించాలి
ప్రతి కేసులో నాణ్యమైన ధర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలి
పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

జిల్లాలో డ్రగ్స్ నియంత్రణ చర్యలను ప్రతిఒక్కరు కఠినంగా నిర్వహించాలని అందుకోసం వచ్చే 6 నెలలలో ప్లాన్ అఫ్ యాక్షన్ చేపట్టేలా ప్రతి కేసులో నాణ్యమైన ధర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలని పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య పోలీసు అధికారులకు సూచనలు చేశారు. బుధవారం పోలీస్ కార్యాలయంలో కమిషనరేటు పరిధిలోని నేరాల నియంత్రణ కొరకు సంబంధిత బోధన్ డివిజన్ ఎ.సి.పి , సి.ఐలు, ఎస్.హెచ్.ఓలు, ఎస్.ఐలతో నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నేడు పోలీస్ కార్యాలయంలో బోధన్ డివిజన్ అధికారులతో సమావేశమై పలు అంశాలపై చర్చ నిర్వహించారు. వచ్చే ఆరు నెలల లో ప్రతి ఎస్ హెచ్ ఓ లక్ష్యాలు పెట్టుకొని నేరాల నియంత్రణ కోసం ఒక ప్రణాళికను ఏర్పాటు చేసుకోవాలని, ఇందులో ప్రధానంగా రోడ్డు ప్రమాదాల నివారణ నేరాల నియంత్రణ కోసం పూర్తిగా కంట్రోల్ ఉండేవిధంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి బందోబస్తును సమర్ధవంతంగా నిర్వహించేటట్లు సిబ్బందికి సంబంధించిన వెల్ఫేర్ మొదలగునవి ఒక ప్రణాళిక ప్రకారంగా ప్లాన్ ఆఫ్ యాక్షన్ నిర్వహించాలని సూచించారు. ప్రాపర్టీ అఫెన్సులలో ఉన్న ట్రెండ్ అర్థం చేసుకొని పాట్రోలింగ్ విధానంలో మార్పుల గురించి క్షుణ్ణంగా చర్చించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం బ్లాక్ స్పాట్లను గుర్తించి ప్రతి ఎస్ హెచ్ ఓ అధికారికి వాటి మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆ చోట రోడ్డు ప్రమాదాలు జరగకుండా కావలసినటువంటి



ఏర్పాట్లు చేసి, రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నియంత్రించాలని తెలియజేశారు. పోలీస్ స్టేషన్ల వారిగా పెండింగ్ లో ఉన్న కేసులను క్షుణ్ణంగా సమీక్షించి త్వరితగతిన దర్యాప్తు ముగించడానికి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. అండర్ ఇన్వేస్టిగేషన్ కేసులను త్వరగా పూర్తి చేయాట, కోర్టులలో ఉన్న కేసుల త్వరితగతిన పరిష్కారానికి కృషిచేయుట, మహిళల భద్రతకోసం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, వారికి అన్ని రకాల భద్రతల విషయంలో ఎల్లప్పుడు సహాకారాం అందించాలని తెలియజేశారు. ఇప్పటి వరకు జరిగిన నేరాలలో త్వరితగతిన విచారణ పూర్తిచేసి పెండింగ్ నేరాల శాతం తగ్గించాలని సూచించారు. సైబర్ మోసగాండ్ల నుండి ప్రజలు మోసపోకుండా ప్రతీ ఒక్కరిని అప్రమత్తం చేయాలని సూచించారు. గేమింగ్ యాప్ల పట్ల ప్రజలు మొసపోకుండా ఎప్పటికప్పుడు వారికీ అవగాహన కార్యాక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మట్కా, గ్యాంబ్లింగ్, గంజాయి మొదలగు చట్టవ్యతిరేక కార్యాకలాపాలపై ప్రత్యేకమైన నిఘా ఏర్పాటు లాడ్జీలలో ఎప్పటికప్పుడు ముమ్మరంగా తనిఖీలు చేయడం, అలాగే పెండింగ్ లో ఉన్నఎన్. బి. డబ్ల్యూస్ల పై ప్రత్యేకంగా డివిజన్ పరిధిలో టీమ్స్ ఏర్పాటుచేసి త్వరితగతిన ఎగ్జిక్యూట్ చేయాట గురించి సూచించారు. ముఖ్యంగా గ్రేవ్ కేసులలో చాలా రోజులలో పెండింగ్లో ఉన్న ఎన్.బి.డబ్ల్యూ చేయాలన్నారు. అవసరం అయితే ఎల్.ఓ.సి లు పెట్టాలన్నారు. సైబర్ మోసాల నియంత్రన కోసం 1930 ఫోన్ నెంబర్ గురించి ప్రజలకు అవగాహణ కల్పించాలని, అన్ని పోలీస్ స్టేషన్ పరిదులలో " పెట్రోలింగ్ ముమ్మరం చేయడం, బీట్ల ఏర్పాటు, రాత్రి సమయాలో వాహనాల తనిఖీ చేసి దొంగ తనాల నివారణకు కృషి చేయాలని, ఎటువంటి చిన్న నేరాలు జరుగకుండా సంబంధిత అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో నిఘా వ్యవస్థ పటిష్ట పర్చడం, డయల్ 100 ఫిర్యాదుల పట్ల త్వరితగతిన స్పందించాలని అన్నారు. ఈ సమావేశంలో నిజామాబాద్ అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) బస్వారెడ్డి , ఎ.సి.పిలు, సి.ఐలు, ఎస్.ఐలు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్ పెక్టర్ శ్రీశైలం పాల్గొన్నారు.

## లారీ ఢీకొనడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి.

లారీ డ్రైవర్ ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్న పోలీసులు.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

మంగళపల్లి గేట్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు . రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పోలీసు స్టేషన్ పరిధిలోని మంగళపల్లి గేట్ సమీపంలో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉప్పరిగూడ గ్రామానికి చెందిన బుట్టి ప్రేమ్ రాజు తండ్రి జంగయ్య 65 సంవత్సరాలు ఉప్పరిగూడ వాటర్ ఫిల్టర్ లో పనిచేసే వ్యక్తి బుధవారం సాయంత్రం 4:30 గంటలకు ఉప్పరగూడ నుండి బొంగులూరు వైపు బజాజ్ చేతక్ పై ప్రయాణిస్తుండగా మంగళపల్లి చౌరస్తా సమీపంలో కి రాగానే ఇబ్రహీంపట్నం నుండి బెంగళూరు వైపు వస్తున్న లారీ ఢీకొనడంతో లారీ వెనకటైరు కిందపడి తీవ్రగాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం నగరంలోని కామినేని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. లారీని డ్రైవర్ ను అదుపులోకి తీసుకుని మృతదేహాన్ని మార్చురీ తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**అక్షర విజేత మహేశ్వరం**

మహేశ్వరం మండల కేంద్రం లో అంబేద్కర్ చౌరస్తా వద్ద మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి,ఆదేశాల మేరకు. మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారు గళ్ళ లాజర్ ఆధ్వర్యంలో రైతు భరోసా సంబరాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య. కాంగ్రెస్ శ్రేణులు రైతులతో కలిసి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసారు, వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతు భరోసాని కొండలకు, బండలకు, గుట్టలకు, పుట్టలకు, రైతు బందు వేసింది, కానీ ప్రజా ప్రభుత్వం నేడు నిజమైన సన్నకారు రైతంగానికి గత ప్రభుత్వం మోపి పోయిన అప్పుల భారాన్ని ఒకవైపు మోస్తూనే రైతు కండ్లల్లో ఆనందాన్ని నింపాలని చెప్పింది చెప్పినట్టుగా ఎకరానికి 6 వేళ చొప్పున 9 రోజుల్లో 9 వేళ కోట్లు రూపాయలను ఒక కోటి 49 లక్షల 39 వేళ 111 ఎకరాలకు రైతు భరోసా వేసిన రైతు సంక్షేమ రథ సారధి రేవంత్ రెడ్డి అని అన్నారు. అలాగే మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు . మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

## విద్యార్థులకు మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమరవాణా పట్ల అవగాహన



**అక్షర విజేత, ఏర్గట్ల :**

అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం లో భాగంగా ఈనెల 20 నుండి 26 వరకు యాంటీ డ్రగ్ వారోత్సవాల్లో భాగంగా భీంగల్ ప్రాజెక్ట్ పరిధిలోని మండల కేంద్రంలో ఏర్గట్ల తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్గట్ల ఏ ఎస్ ఐ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ.. డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాల గురించి వివరిస్తూ మీ చుట్టుపక్కల ఎవరైనా డ్రగ్స్ అలవాటు పడితే పోలీస్ సిబ్బందికి తెలపాలని, అలాగే డ్రగ్స్ కి బానిసలు అయినా వారు జీవితాన్ని నాశనం చేసుకుంటారని అన్నారు. డి హెచ్ ఏ డబ్ల్యు సౌమ్య మాట్లాడుతూ. డ్రగ్స్, మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల విద్యార్థులకు కలిగి నష్టల గురించి వివరించారు. సరదాగా ప్రారంభమై మాదకద్రవ్యాలు ఉపయోగం అలవాటుగా మారి క్రమక్రమంగా వారి జీవితాలని నాశనం చేస్తుందని అన్నారు. విద్యార్థులకు షార్ట్ ఫిలిమ్ ద్వారా చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సరస్వతి ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మునిరుద్దీన్, అంగన్వాడీ టీచర్లు చంద్రకళ, సుజాత, శోభ, సులోచన,శారద పోలీసు సిబ్బంది సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ లైటింగ్ పనులను ప్రారంభించాలని భాజపా నాయకుల ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో

పిట్లం, మద్నూర్ లలో కూడా సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభించాలి

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ స్థాయి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బిచ్కుందలో మధ్యంతరంగా నిలిపివేసిన సెంట్రల్ లైటింగ్ పనులు వెంటనే ప్రారంభించాలని బస్టాండ్ చౌరస్తాలో రాస్తారోక నిర్వహించడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ రాస్తారోక నిర్వహిస్తామని ముందే తెలిసి రెండు జెసిబిలతో బిచ్కుందలో చాలా రోజుల నుండి నిలిపివేసిన సెంట్రల్ లైటింగ్ పనులను మొదలు పెట్టడం సిగ్గుచేటన్నారు. నియోజకవర్గం లో మద్నూర్, పిట్లం మండలాలలో సెంట్రల్ లైటింగ్ పనులను త్వరలో ప్రారంభించాలని కోరుతున్నాం లేని యాడల భారతీయ జనతా పార్టీ ఆ మండలాల్లో కూడా ధర్నాలు, రాస్తా రోకో నిర్వహిస్తుందని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అరుణతార, బిచ్కుంద మండల అధ్యక్షులు శెట్పల్లి విష్ణు, కామారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ రాము సెట్, బిచ్కుంద జనరల్ సెక్రటరీలు జాదవ్ పండరి, ముత్యం పిరాజీ, 8 మండల అధ్యక్షులు జనరల్ సెక్రెటరీలు, భూత్ అధ్యక్షులు, మండల స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## యూనియన్ బ్యాంక్ నిర్వహణ అస్తవ్యస్తం




**అక్షర,విజేత గణపురం**

గణపురం మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకు నిర్వహణ అస్తవ్యస్తంగా మారడంతో యూనియన్ బ్యాంక్ ఖాతాదారులకు తిప్పలు తప్పడం లేదు.ఆన్ లైన్ సేవలు లేవని మూడు గంటలకే మూసివేత యూనియన్ బ్యాంక్ నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. బ్యాంకు మేనేజర్ తో సహా సిబ్బంది బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తుండడంతో ఖాతాదారులుతీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.యూనియన్ బ్యాంకు లో ఖాతా తీసుకున్న ఖాతాదారులకు నగదు జమ, నగదు బదిలీ, నగదును తీసుకునే క్రమంలో ఆన్ లైన్ పనిచేయడం లేదని, విద్యుత్ సరఫరా లేదని, సిగ్నల్ రావడం లేదని యూనియన్ బ్యాంక్ సిబ్బంది అలసత్వం వహిస్తూ ఖాతాదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. బ్యాంకులో పనిచేస్తున్న సిబ్బందిని ఖాతా పుస్తకంలో ప్రింట్ అడిగితే ప్రింటర్ పనిచేయడం లేదని కొత్త ప్రింటర్ తీసుకొచ్చామని చెబుతూ కొత్త ప్రింటర్ తీసుకువచ్చి కూడా సంవత్సరం గడుస్తున్నా ఇంతవరకు ప్రింటర్ వినియోగదారులకు,ఖాతాదారులకు అందుబాటులోకి తీసుకురాకపోవడం ప్రింట్ కావాలని అడిగితే స్టేట్మెంట్ ఇస్తామని,స్టేట్మెంట్ కూడా రెండు మూడు నెలలకు సంబంధించిన సమాచారం మాత్రమే ఇస్తూ ఖాతాదారులను మహిళా సంఘాలను పట్టించుకోకుండా యూనియన్ బ్యాంక్ సిబ్బంది పని తీరుపై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. యూనియన్ బ్యాంకు లో పనిచేసే సిబ్బంది ఖాతాదారుల విషయంలో అలసత్వం వహించకుండా ఉండాలని. నగదు జమ చేసే కౌంటర్, నగదు విత్ డ్రా లు చేసే కౌంటర్ వేరువేరుగా లేకుండా ఒకే కౌంటర్ లో లావాదేవీలు జరపడం వల్ల యూనియన్ బ్యాంకు లోని ఖాతాదారులకు చాలా ఇబ్బంది కలుగుతుందని మహిళా సంఘాల విషయంలో వారికి కావలసిన కౌంటర్ ప్రత్యేకంగా ఉండాలని డిమాండ్ చేస్తున్నారు.

## రాజరాజేశ్వరి నగర్ ప్రజల సమస్యలు విని స్పందించిన ఎంపీ ఈటల రాజేందర్

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:**



ఓల్డ్ బోయినపల్లి నేత ఏనుగుల తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో రాజరాజేశ్వరి నగర్‌లో ఎంపీ ఈటల రాజేందర్ పర్యటించారు. స్థానికులను కలిసిన ఆయన, వారి నుంచి తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. కాలనీ సెంటర్ యువత ఆకతాయితనానికి అడ్డాగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారమే నా కర్తవ్యం అని అన్నారు. అపార్ట్మెంట్ సంస్కృతి రావడం, జనాభా పెరగడం వల్ల డ్రైనేజీ సమస్యలు అధికమయ్యాయి. స్మార్ట్ వాటర్ లైన్లు నిర్మాణం కూడా అవసరం. సిటీ అంతటా ఇదే పరిస్థితి ఉంది. లిక్కర్ ఆదాయంపై విమర్శిస్తూ, మద్యం ద్వారా వచ్చే ఆదాయం సామాజిక సమస్యల సంకేతం. అభివృద్ధి ఆదాయంతో రావాలి కానీ మద్యం అమ్మకాలతో కాదనీ అన్నారు. ఇటు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం భూమి ఉంటే వెంటనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు కాంతారావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు, శ్రీకర్ రావు, రమేష్ , శేఖర్, అరుణ, అర్జిత్ సింగ్, సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల పెంపకందారులకు హామీలను అమలుపరచండి

**భూస్వామ్యా నియంతృత్వ పద్ధతి నియంత్రించాలి**
**గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం**
**రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కిల్లె గోపాల్, ఉడత రవీందర్ డిమాండ్**

అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా సదస్సు రవి అధ్యక్షతన నిర్వహించారు

ఈ సదస్సుకు గొర్రెల మేకల పెంపకం దారుల రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కిల్లె గోపాల్. ఉడత రవీందర్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగత ప్రభుత్వము గొర్ల కాపరులకు గొర్రెలు ఇస్తామని రెండో దశలో డీడీలు కట్టించుకుని నేటి కూడా చాలా గ్రామాలలో చాలామంది ల్భిదారులకు డీడీల డబ్బులు తిరిగి చెల్లించలేదు గొర్రెలను పంపిణీ చేయలేదని నేటి ప్రభుత్వం రెండో విడత వారికి గొర్రెల బదులు ప్రతి ఒక్కరికి రెండు లక్షల రూపాయలు నగదు ఇస్తామని చెప్పి నేటికీ కూడా ఇవ్వలేదని ఆరోపణ చేశారు.వనపర్తి జిల్లాలో చాలా గ్రామాలలో ఆ గ్రామ ధనిక వర్గం అనధికార రైతు కమిటీలను ఏర్పరచుకొని గొర్ల కాపరుల యొక్క గొర్రెల మందను ధనిక భూ యజమాని భూములలో రాత్రివేళ ఆగుటకు వారం వారం వేలం వేసి వచ్చిన మొత్తం డబ్బులలో సగం డబ్బులను రైతు కమిటీ జమ చేసుకోవడం దారుణమైన భూస్వామ్యా నియంతృత్వ పద్ధతి.ఇలాంటి అనధికార పద్ధతులు ఎక్కడున్నా జిల్లా యంత్రాంగం స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వనపర్తి జిల్లాలో ఈ మధ్యకాలంలో గొర్ల కాపర్లపై రాత్రివేళ దాడి చేసి గొర్రెలు ఎత్తుకుపోయిన సంఘటన చిన్న గుంటపల్లి గ్రామంలో జరిగింది. గొర్ల కాపరి రాములు యాదవ్ ను తీవ్రంగా కొట్టి ~యపరిచారు.కాబట్టి గొర్ల కాపరులకు రక్షణ కల్పించాలని మరియు దొంగల బెడద నుంచి కాపాడటానికి స్పెషల్ టీం లను ఏర్పాటు చేసి దొంగల ముఠా ను శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వ



బంజరు భూముల్లో మరియు కొండల్లో ఫారెస్ట్ భూముల్లోకి గొర్రెల మందలను రానివ్వకుండా అడ్డుకోవడం సరైనది కాదు.

ప్రతి గ్రామంలో గొర్ల కాపరులకు ప్రభుత్వమే గొర్ల షెడ్లను నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ దేశానికి గొర్రెల మాంసం ఎగుమతి వల్ల కోట్ల రూపాయలు ఆదాయం వస్తుంది కాబట్టి గొర్రెలు మేకలు మేపుకోవడానికి ప్రభుత్వం ఎలాంటి నిబంధనలు ఉన్నా సడలించుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది . ఈ సదస్సులో జిల్లా చేతి వృత్తిదారుల నాయకులు ఎం ఆంజనేయులు కూడా పాల్గొని ప్రసంగించారు. అనంతరం గొర్రెల మేకల పెంపకం దారుల వనపర్తి జిల్లా కన్వీనింగ్ కమిటీ నీ 11 మందితో ఏర్పాటు చేసుకోవడం జరిగింది కన్వీనర్ గా ఓడె బాలరాజు ,కో కన్వీనర్ లు రమేష్, మరియు ఆకులమోని బాలపీరు, జిల్లా కమిటీ సభ్యులుగా రవి, వెంకటయ్య, ఆంజనేయుడు, వెంకటస్వామి, లక్ష్మి ,భగవంతు, విజయ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ప్రతి స్యామ్ మ్యామ్ పిల్లలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలి



జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.

అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

వనపర్తి జిల్లాలోని ప్రతి స్యామ్ మ్యామ్ పిల్లలను ఎన్.ఆర్.సి కేంద్రానికి తీసుకు వెళ్లి ఆరోగ్యవంతులను చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి స్త్రీ శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్ లను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారులు సిడిపివోలు సూపర్వైజర్లతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ జిల్లాలో ఎత్తుకు తగ్గ బరువు వయసుకు తగ్గ ఎత్తు లేని 441 మంది స్యామ్ మ్యామ్ పిల్లలను గుర్తించడం జరిగిందని, వీరందరినీ ఆరోగ్య వంతులను చేయుటకు జిల్లాలోని మాతా శిశు వైద్య ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎన్.ఆర్.సి కేంద్రానికి తీసుకు వచ్చి వారం రోజుల పాటు వైద్యం చేయించేందుకు అంగన్వాడి కార్యకర్తలు, సూపర్వైజర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా అరికట్టడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. బాల్య వివాహాలు చేసేవారిని ముందుగానే గుర్తించి వారిపై కేసులు నమోదు చేయించాలని సూచించారు. బాల్య వివాహాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతినెల మొదటి మంగళవారం గ్రామాలలో విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ ద్వారా సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. ఇందులో గ్రామ పంచాయతీ కార్యదర్శులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో ఐదు సంవత్సరాలు వయస్సు పూర్తి అయిన ప్రతి విద్యార్థిని ప్రాథమిక పాఠశాలలో చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలని, ఏ ఒక్క విద్యార్థి పాఠశాలకు వెళ్ళకుండా బయట ఉండటానికి వీలు లేదని సూచించారు. పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన ప్రతి అమ్మాయిని జూనియర్ కళాశాలలో చేర్పించే విధంగా చూడాలని ఎందుకు వారి తల్లిదండ్రులతో చర్చించి జూనియర్ కళాశాలలో కచ్చితంగా చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ సమీక్ష సమావేశం లో జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి జిల్లా విద్యాశాఖ అధికారి మొహమ్మద్ అబ్దుల్ గని, సిడిపిఓలు సూపర్వైజర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీని బలోపేతం చేసే విధంగా పనిచేయాలి

రాంభూపాల్,రామకృష్ణ లకు ఘన సన్మానం



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

పార్టీ నమ్మకంతో ఇచ్చిన పదవులను, పార్టీ నమ్మకాన్ని కాపాడుతూ పార్టీనీ క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసే విధంగా పనిచేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు నూతనంగా ఎన్నికైన టిపిసిసి ప్రధాన కార్యదర్శి రాంభూపాల్ రెడ్డి, క్రమశిక్షణ కమిటీ సభ్యుడు రామకృష్ణ లను సూచించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా పిసిసి ప్రధాన కార్యదర్శి గా నియమింపబడిన రాంభూపాల్ కు, క్రమశిక్షణ కమిటీ సభ్యుడు రామకృష్ణ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయకులకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో వివిధ పదవులు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ కష్టపడ్డ వారిని గుర్తించి పదవులు ఇస్తుంది అనడానికి ఇది నిదర్శనం అన్నారు. పార్టీ నమ్మకంతో మీకు ఈ పదవులు ఇచ్చిందని పార్టీ నమ్మకాన్ని కాపాడుతూ పార్టీనీ క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసే విధంగా పనిచేయాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా రామ్ భూపాల్, రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తమపై నమ్మకం తో ఈ పదవులు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ నీ బలోపేతం చేస్తూ వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయం సాధించే విధంగా కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగం, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, నవాజ్,ప్రీతం, మాజీ ఫ్లోర్ లీడర్ రాజేంద్ర ప్రసాద్, మాజీ కార్పొరేటర్ విజయ, కొండపాక రాజేష్, లవంగ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన జిల్లా స్థాయి క్రీడా పాఠశాల ఎంపికలు



అక్షర విజేత, గణపురం

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో క్రీడా పాఠశాల ఎంపికలు స్థానిక అంబేద్కర్ స్టేడియం లో జిల్లా యువజన క్రీడల శాఖఅధికారి చిర్రరఘుఆద్వర్యంలో ముగిసాయి.ఈ ఎంపికల్లలో అన్ని మండలాల విద్యార్థిని విద్యార్థులు సుమారుగా 80 మంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పిడి, పి ఈ టి లు పాల్గొన్నారు.జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 10 మంది అమ్మాయి లు10 మంది అబ్బాయిలు 1 వ తేదీన హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

# మహిళలందరూ ఆర్థికంగా ఎదగడానికి డ్వాక్రా సంఘాలు ఎంతగానో తోడ్పడుతాయి



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

మహిళలందరూ ఆర్థికంగా ఎదగడానికి డ్వాక్రా సంఘాలు ఎంతగానో తోడ్పడుతాయని మెప్మ సిబ్బంది సూచించారు. ఇందిరా శక్తి వంటి పథకాలను సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా మహిళలందరు ఎదగాలని సభ్యులందరికీ తెలిపారు. నగరంలోనీ ఇందిరా క్రాంతి భవనం 41వ డివిజన్ లో రాజీవ్ ఇంద్ర ప్రియదర్శిని సమైక్య 14వ మహాజనసభ నిర్వహించారు. సర్వ సభ్య సమావేశానికి హాజరయినా సభ్యులందరీ చే ప్రార్ధన గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమానికి డిఎంసీ మాధురి లత, టీఎంసీ శోభారాణి, సిఓ అర్చన ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అతిథులను సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్పీ స్వర్ణలత 2024- 2025 ఆర్థిక సంవత్సరం సమైక్య యొక్క ఆదాయ వ్యయాలు లాభాల గురించి 20 గ్రూపుల సభ్యులకు వివరించారు. నూతన ఓబీలను సంఘ సభ్యులు ఎన్నుకన్నారు. అధ్యక్షురాలుగా డి.సుశీల కార్యదర్శిగా గౌసియా బేగం, కోశాధికారిగా రేఖ ఉపాధ్యక్షురాలుగా నర్సు బై, సహాయ కార్యదర్శిగా ప్రమీలను సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. ఓబీ లను సన్మానించారు. నూతనంగా ఎన్నుకోబడిన ఓబీ లచే ప్రమాణ స్వీకారం చేయించారు. సమైక్యను లాభాల బాటలో ఎదగాడినికి కృషి చేస్తామని ఓబీలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మెప్మా సిబ్బంది మాట్లాడుతూ మహిళలందరూ ఆర్థికంగా ఎదగడానికి డ్వాక్రా సంఘాలు ఎంతగానో తోడ్పడుతాయని ఇందిరా శక్తి వంటి పథకాలను సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా మహిళలందరు ఎదగాలని సభ్యులందరికీ సూచించడం జరిగింది రాజీవ్ ఇందిరా ప్రియాదర్శిని సమైక్య లాభాల బాటలో ఉండడాన్ని గమనించి సభ్యులందరినీ ప్రోత్సహించి శుభాకాంక్షలు తెలిపారు .14 వసంతాలు విజయవంతగా పూర్తి చేసుకున్న సందర్భంగా సంఘ సభ్యులందరికి టిఫిన్ బాక్సలను బహుకరించారు.




# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతు రాయికల్ ఎస్సై సి.హెచ్. సుధీర్ రావు




అక్షర విజేత, రాయికల్:

మాదకద్రవ్యాల నివారణ అవగాహన వారోత్సవాలలో భాగంగా,జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు రాయికల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రగతి పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరి భాధ్యతగా మెలగాలని ఈ సందర్భంగా రాయికల్ ఎస్సై సుధీర్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రగతి పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ పాల్గొని, విద్యార్థులకు మొక్కల విలువను వివరించారు. ఇవే మన భవిష్యత్తుకు ఆధారస్తంభాలు. ప్రతి విద్యార్థి తాను నాటిన మొక్కను సంరక్షించాలని ప్రతిజ్ఞ తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, పోలీస్ అధికారులు,విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ప్రిన్సిపాల్ బాలె శేఖర్, పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ మనోజ్, ప్రగతి హై స్కూల్ అకాడమిక్ డైరెక్టర్

బాలె నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇబ్రహీంపట్నం నూతన సీఐ మహేందర్ రెడ్డికి శుభాకాంక్షలు వెల్లువ.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కి నూతనంగా బదిలీ పై విచ్చేసి బాధ్యతలు స్వీకరించిన సీఐ మహేందర్ రెడ్డిని బుధవారం నాడు అనేకమంది స్థానిక నాయకులు, పెద్దలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ముత్యాల భాస్కర్, జక్క రవీందర్ రెడ్డి, ముత్యాల మహేందర్, రూపక్, సంతోష్,ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్, ఏనుగు భరత్ రెడీ, శేఖర్, లింగం, ఎన్ యస్ యు ఐ కార్యదర్శి బోడ విజయ్, గ్రామ అధ్యక్షులు కోడూరి పాండు, బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీటీసీ చెరుకూరి రవీందర్, ముదిరాజ్ సంఘం అధ్యక్ష కార్యదర్శిలు లక్ష్మణ్, శ్రీనివాస్, గ్రామ పెద్దలు కంబాలపల్లి పెంటయ్య, కావాలి వెంకటేష్, చెరుకూరి పరమేష్, స్థానిక నాయకులు పెద్దలు పెద్ద సంఖ్యలో సీఐ మహేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.

# ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా హరితహారం.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా బుధవారం రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం బలిజగూడ గ్రామంలో గ్రామ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో చెట్లు నాటే కార్యక్రమం

హరితహారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వనపర్తి జిల్లా ఇంచార్జ్ బోసుపల్లి ప్రతాప్, ఇబ్రహీంపట్నం కాంటెస్ట్ ఎమ్మెల్యే నోముల దయానంద్ గౌడ్, వద్దేపల్లి పాపయ్య గౌడ్, రంగా జంగమయ్య గౌడ్, బండి గారి విష్ణు గౌడ్, మాజీ సర్పంచ్ బుర్ర వీరస్వామి ఎంసీ యాదగిరి గౌడ్, శీలోజు శ్రవణ్ చారి, బొడిగే సురేష్ గౌడ్, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాల బహుకరణ



అక్షరవిజేత, ఏర్గట్ల :

స్థానిక ప్రభుత్వ పాఠశాల ఎంపీపీఎస్ తడపాకల్ పాఠశాలలో పనిచేస్తున్నప్రధానోపాధ్యాయురాలు కవిత కుమారుడు ఫణీంద్ర పుట్టినరోజు సందర్భంగా, పాఠశాలలో ఒక ప్రత్యేక పుస్తకాల వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు, ఇంగ్లీష్ కి సంబంధిన 4,000 రూపాయల చూచి వ్రాత పుస్తకాలను సొంత ఖర్చుతో తెప్పించి విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కవిత మాట్లాడుతూ విద్యార్థుల్లో చదువుపట్ల ఆసక్తిని పెంపొందించేందుకు, చదువు జీవితాన్ని మలుపుతిప్పే శక్తిగా పనిచేస్తుందని పిల్లల భవిష్యత్తు మెరుగుపడాలంటే చదువుపట్ల విద్యార్థుల్లో ఆసక్తి ప్రేమ పెరగాలని అన్నారు. అందుకు బుధవారం తమ కుమారుని పుట్టినరోజు గుర్తుగా పాఠశాలలోని పిల్లలకు ఉపయోగపడేలా నోట్ బుక్స్ పంపిణీ చేశామనన్నారు. అలాగే పీ.ఆర్.టి.యు ఏర్గట్ల మండల అధ్యక్షులు కృష్ణ ప్రసాద్ కార్యక్రమానికి హాజరై ఇతర పాఠశాలలకు, అలాగే గ్రామ ప్రజలకు, గ్రామంలో స్థిరపడిన యువకులకు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే విధంగా చదువుకున్న బడికి సేవ చేసే దృక్పథం ఉన్న వారందరికీ స్ఫూర్తిదాయకమయ్యేలా ఉందని, నిత్యజీవితంలో ఇలా పాఠశాల అభివృద్ధికి తోడ్పడేటువంటి మంచి పనులలో అందరూ ముందుండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అజయ్, శ్రావణి, సుధాకర్, చక్రపాణి, రవి పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన




అక్షర విజేత, మోర్తాడ్ :

గురువారం అంతర్జాతీయ డ్రగ్ నిర్మూలన దినోత్సవం సందర్భంగా కమ్మర్ పల్లి మండలంలోని పలు గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, పెయింటింగ్, స్పీచ్ పోటీలను నిర్వహించామని కమ్మర్పల్లి ఎస్సై జి అనిల్ రెడ్డి అన్నారు. బుధవారం కమ్మర్ పల్లి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మత్తుపదార్థాల వినియోగంపై డ్రగ్స్ పై పాఠశాల విద్యార్థులకు ప్రత్యేకంగా కమ్మర్ పల్లి ఎస్సై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులకు డ్రగ్స్ దుష్ప్రభావాలు శారీరక మానసిక, సామాజిక నష్టాలు, అలాగే నేరాలకు దారి తీసే పరిస్థితులపై అవగాహన కల్పించారు. యువత దేశ భవిష్యత్తు అని, వారిని మత్తుపదార్థాల నుంచి రక్షించడం సమాజ బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుల పర్యటన



అక్షర విజేత బిచ్కుంద

కామారెడ్డి జిల్లా బిచ్కుంద, మద్నూర్ మండలాలలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు, ఉడుత గంగాధర్ గుప్తా, ఉపాధ్యక్షులు బాబా గౌడ్ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలోని అన్ని మండలాల తెలంగాణ ఉద్యమకారులపై పోలీస్ స్టేషన్లో ఉన్న కేసులకు సంబంధించిన ఎఫ్ఐఆర్ కాఫీని జిల్లా అధ్యక్షులకు, ఉపాధ్యక్షులకు సమర్పించాలని తెలియజేశారు. ఈ ఉద్యమకారులకు సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీలను జిల్లా సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి నాయకులకు సమర్పించడం జరుగుతుంది పేర్కొన్నారు. ఈనెల 30న జరిగే ధర్నా కార్యక్రమానికి వివిధ మండలాల నుంచి భారీ ఎత్తున తెలంగాణ ఉద్యమకారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ కార్యదర్శి చందు, సలహాదారులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# యూనియన్ బ్యాంకులో ఖాతాదారులకు కనీస సౌకర్యాలు కల్పించాలి

### ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి



అక్షర విజేత ,గణపురం:

గణపురం మండల కేంద్రంలో ఉన్న యూనియన్ బ్యాంక్ ను ధర్మ సమాజ్ పార్టీ భూపాలపల్లి జిల్లా ప్రదాన కార్యదర్శి కండె రవి ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. ఈ బ్యాంకులో 80,000 మంది ఖాతాదారులు ఉండగా ముగ్గురు మాత్రమే సిబ్బంది వారికి తోడుగా ఒకరిద్దరు సహా సిబ్బంది ఉన్నారు. రోజుకు మండలంలోని 17 గ్రామాలు కాకుండా పక్క గ్రామాలను కలుపుకొని 80,000 మంది ఖాతాదారులు ఉన్నారు. వీరందరికీ సరిపడా స్టాఫ్ లేక రైతు భరోసా,వడ్ల పైసలు ఏకకాలంలో పడడం వల్ల రైతులు, ఖాతాదారులు బ్యాంకుకు వస్తున్నారు. వారి డబ్బులను సకాలంలో చెల్లించడంలో ఈ ప్రభుత్వం బ్యాంకు విఫలమైంది. ఖాతాదారులు గంటల తరబడి బ్యాంకు లో లైన్ లో నిలబడుతున్నారు. కనీస సౌకర్యాలు బ్యాంకులో లేక బిపి, షుగర్ ఉన్న పేషెంట్లు చాలా ఇబ్బంది పడుతున్నారు. బ్యాంకు లోపల కూర్చోడానికి సరిపడ కుర్చీలు లేక గంటల తరబడి లైన్లో నిలబడుతూ చాలా ఇబ్బంది పడుతున్నారు.మూత్ర విసర్జనకు కావాల్సిన బాత్ రూమ్ లు కూడా ఏర్పాటు చేయలేని బ్యాంకు యూనియన్ బ్యాంకు అని ఖాతాదారులకు అంటున్నారు. వినియోగదారులకు ఖాతాదారులకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని ఇది ప్రజా ప్రభుత్వం అని చెప్పినప్పుడు ఒక్కొక్క రైతు చెప్పులు అరిగేలా ఎనిమిది రోజులు బ్యాంకు చుట్టూ తిరుగుతున్న వారికి సకాలంలో వారి యొక్క బ్యాంకు పనిని పూర్తి చేయలేకపోతున్నారని. చెక్ బుక్ ల పేరుతోనే కాలయాపన చేస్తున్నారని సరైన సెక్యూరిటీ లేక ప్రజలు గుంపులు గుంపులుగా ఉంటున్నారనిస్థానికఎస్ఐసహకరించాలని కోరుతున్నారు.ఒక రెండు నెల లో ఈ సమస్య పైన బ్యాంకు మేనేజర్ స్థానిక ఎస్సై స్పందించాలని కోరుతున్నారు.ఇది ప్రజా ప్రభుత్వం కాదు దళారి ప్రభుత్వం ప్రజల అవసరాలు తీర్చని ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ఎట్లా అయితది అని ధర్మ సమాజ్ పార్టీ పక్షాన ప్రశ్నిస్తున్నామని ఇక ముందు ఇలా కొనసాగితే ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బ్యాంక్ ఖాతాదారులు అందరితో కలిసి ధర్నా రాస్తారోకోలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ గాంధీనగర్ గ్రామ అధ్యక్షులు ఇంజపల్లి విక్రమ్, నరసన్న,మొగిలి, వినయ్, శ్రీ కరణ్ బ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు.

# నాట్ల రైతు బంధు కాదు ఓట్ల రైతు భరోసా

### బిఅర్ఎస్ పార్టీ నాయకులు దాచారం కనకయ్య



అక్షర విజేత గజ్వేల్:

స్థానిక సంస్థల ఎన్నికల ముందు రైతు భరోసా పేరిట ఆడుతున్న డ్రామాలు ఆపి 19 నెలల కాలంలో రైతన్నను అరిగోస పెట్టుకున్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కొండపోచమ్మ మాజీ డైరెక్టర్ దచారం కనకయ్య డిమాండ్ చేశారు.

బుధవారం జగదేవపూర్ మండల కేంద్రము లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ రైతు పండగ సంబరాలు ఎందుకోసం రైతు భరోసా నాలుగు విడతలు ఎగ్గొట్టినందుకా అని ప్రశ్నించారు. కేసీఆర్ కంటే ఎక్కువ ఇస్తాం ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని చెప్పి రూ.12 వేలకు కుదించి అది కూడా ఇవ్వనందుకా అని నిలదీశారు.2 లక్షలు రూపాయలు రుణమాఫీ అని చెప్పి అరకొర చేసి ఎగ్గొట్టినందుకా ఏ కారణం చేత రైతు మరణించినా ఆ కుటుంబానికి ధీమాగా ఉండాలని రూ.5 లక్షల సాయం అందించే రైతుబీమా రాకుండా చేసినందుకా ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో దాదాపు 550 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నందుకా వానాకాలం పంటకు క్వింటాలుకు రూ.500 బోనస్ బకాయిలు ఎగ్గొట్టినందుకా యాసంగి పంటకు క్వింటాలుకు రూ.500 అసలు బోనస్ ఇవ్వనందుకా కల్లాలకు వచ్చిన ధాన్యం నెలల తరబడి కొనకుండా కండ్ల ముందు అకాల వర్షాల పాలయ్యేలా చేసి కన్నీళ్లు పెట్టించినందుకా కల్లాల్లో ధాన్యం ఉండగానే వాటిని కొనకుండా కొనుగోలు కేంద్రాలు ఎత్తేసినందుకా ఏడాదిన్నర పాలనలో ఒక్క చెరువు నింపకుండా, ఒక్క చెక్ డ్యాం కట్టకుండా, కొత్తగా ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వనందుకాపదేళ్ల కేసీఆర్ పాలనలో ఆత్మవిశ్వాసం నింపుకుని ఆత్మస్థైర్యంతో ఉన్న రైతులను కేవలం 18 నెలల పాలనతో నిండా ముంచి,వ్యవసాయం నడ్డి విరిచినందుకా అని ప్రశ్నించారు.లగచర్ల రైతులను జైలుకు పంపినందుకా పెద్ద ధన్వాడ రైతులకు బేడీలు వేసినందుకా ఐదు దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో కేసీఆర్ లాగా ఒక్క పథకం అయినా ప్రవేశపెట్టారా కోటి 50 లక్షల ఎకరాలకు నాలుగు విడతల్లో ఎకరాకు రూ.30 వేల చొప్పున ఈ ప్రభుత్వం రైతులకు ఎగ్గొట్టింది. నాలుగు విడతలుగా ఎగ్గొట్టిన రైతు భరోసా స్థానిక ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారు అన్న భయంతో అయినా రైతు భరోసా వేస్తున్నారని సచ్చినోని పెళ్లికి వచ్చిందే కట్నం అని రైతులు రిపెట్టుకుంటున్నారు.తప్ప సంబరాలు చేసుకోవడం లేదు. నాలుగు సార్లు రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పండగ పేరుతో సంబరాలు చేయాలి అనడాన్ని తీవ్రంగా ఖండించారు.

కేసీఆర్ నాట్లకు నాట్లకు మధ్య రైతు బంధు ఇస్తే, మీరు ఓట్లకు ఓట్లకు మధ్య రైతు భరోసా ఇచ్చి మభ్య పెట్టాలని చూస్తున్నారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో చేస్తున్న నీ జిమ్మిక్కుల ను రైతులు నమ్మరు. ఇచ్చిన హామీలు ఇప్పటికైనా అమలు చేయండి' అని సూచించారు.ఈ కార్యక్రమంలో ధర్మారం గ్రామ మాజీ సర్పంచ్ రాజు,బి అర్ ఎస్ పార్టీ మండల ఉప అధ్యక్షులు శ్రీను,మండల యూత్ విభాగం అధ్యక్షులు బాలకృష్ణ,వార్డు సభ్యులు గణేష్,సోషల్ మీడియా అధ్యక్షులు భాస్కర్,యువ నాయకులు శ్రీకాంత్ తదితరులు అన్నారు.

## సమాజ అభివృద్ధికి పాటుపడుతున్న పాత్రికేయులు

### లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు




అక్షర విజేత, రాయికల్:

ప్రజలకు ప్రభుత్వానికి స్వచ్ఛంద సంస్థలకు వారధిగా పనిచేస్తు సమాజ అభివృద్ధికి పాత్రికేయులు పాటుపడుతున్నారని లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు అన్నారు.బుధవారం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాయికల్ మండల ప్రెస్ క్లబ్ (జేఏసీ) కార్యాలయానికి అందించిన వాటర్ డిస్పెన్సరీ ని పాత్రికేయులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సమస్యలను గుర్తించి వార్త రూపంలో క్రూడీకరించి అటు ప్రభుత్వానికి అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి మార్గదర్శకులు అవుతున్నారని పాత్రికేయులను కొనియాడారు.లయన్స్ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను వార్తగా మలిచి ప్రజలకు చేరవేస్తూ మరి ఎంతో ప్రజలకుసేవ చేసేందుకు ప్రోత్సహిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు,లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్,కోశాధికారి కట్ల నర్సయ్య,మాజీ జడ్ సిలు మ్యాకల రమేష్, బత్తిని భూమయ్య,క్లబ్ సభ్యులు దాసరి గంగాధర్,కొమ్ముల ఆది రెడ్డి,వాసం ప్రసాద్,కొత్తపెల్లి రంజిత్,బొడ్గం అంజిరెడ్డి,నవీన్,ఏలిగేటి అనిల్,గంట్యాల ప్రవీణ్,బెక్కం తిరుపతి,జిల్లాల సూర్యం రెడ్డి,సాంబారు శ్రీనివాస్,ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షులు వాసరీ రవి,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్,పాత్రికేయులు సింగిడి శంకర్, గన్నవరం గంగాధర్, చింతకుంట సాయికుమార్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతుల కంటే ముందుగా గెజిటెడ్ హెడ్మాస్టర్ల బదిలీలు చేపట్టాలి

అక్షర విజేత, మోర్తాడ్ :

2023 సంవత్సరంలోని సెప్టెంబర్ మాసంలో గెజిటెడ్ హెడ్మాస్టర్ గా మొట్టమొదటిసారి మల్టీ జోన్ లో పదోన్నతి పొంది నిజామాబాద్ జిల్లాలోని వివిధ ఉన్నత పాఠశాలలలో స్వస్థలాలకు దూరంగా రావడంవల్ల వృద్ధ తల్లిదండ్రులు, భార్య పిల్లల్ని వదిలి మూడు నాలుగు వందల కిలోమీటర్ల దూరంలో పనిచేయడం జరుగుతుందనీ, గత రెండు విద్యాసంవత్సలుగా ఉపాధ్యాయుల తల్లిదండ్రుల, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ, విద్యాభిమానులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యుల సహకారంతో పాఠశాలల ఎన్రోల్మెంట్, నాణ్యమైన విద్య అందించుటలో, ఫలితాల సాధనలో నిజామాబాద్ జిల్లాలో కమ్మర్ పల్లి మండలం ఉత్తమ స్థానంలో ఉండటంలో కృషి చేస్తున్నామని తెలిపారు. బుధవారం గెజిటెడ్ హెడ్ మాస్టర్ విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గెజిటెడ్ హెడ్మాస్టర్లకు బదిలీలు జరపకుండా స్కూల్ అసిస్టెంట్లకు గెజిటెడ్ హెడ్మాస్టర్లు గా పదోన్నతి ఇవ్వడాన్నిఖండిస్తున్నామని, మొట్టమొదటిసారిగా మల్టీ జోన్లో స్థానిక జిల్లాల నుండి ప్రమోషన్ తీసుకోని ఇక్కడికి రావడం జరిగిందని, ఇప్పుడు స్కూల్ అసిస్టెంట్లకు గెజిటెడ్ హెడ్మాస్టర్లుగా ప్రమోషన్లు మాత్రమే ఇస్తే తాము స్వస్థలాలకు దూరంగా రిటైర్డ్ కావలసి వస్తుందని తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. అందువల్ల ప్రభుత్వం ఆలోచించి గెజిటెడ్ హెడ్మాస్టర్ ల బదిలీల తర్వాత స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని చౌటుపల్లి బషీరాబాద్ ఉప్పులూరు, కోనాపూర్ కోన సముందర్ ఉన్నత పాఠశాలల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నేర ఆంధ్రయ్య,కనుక గంగాధర్, కత్రోజ్ రాజన్న, చౌడారపు రామ్ ప్రసాద్, బద్రి మధు పాల్ తదితరులు పాల్గొన్నారు.



# రాయికల్ పురపాలక సంఘంకు రూ.15 కోట్ల ల నిధులు మంజూరు చేసాం

**జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**
**పట్టణఅభివృద్ధికిప్రణాళికలు రూపొందించాలని**
**అధికారులను ఆదేశించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**





అక్షర విజేత, రాయికల్:

రాయికల్ మండలంలోని ఒక్కొక్క గ్రామానికి దాదాపు 20 లక్షల రూ:ల నిధులు మంజూరు చేయడం జరిగిందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ కె. సంజయ్ కుమార్ తెలిపారు. రాయికల్ పట్టణంలోని పలు వార్డులలో జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కాలినడకన వార్డులలో పర్యటించి 6 కోట్ల రూ:ల తో జరిగిన అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. వార్డు సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వార్డులలో అవసరమైన డ్రైనేజీ పనులు సీ.సీ రోడ్లు, విద్యుత్ స్తంభాలు, వంతెన నిర్మాణం, పొలాల నుండి వెళ్లే ప్రధాన నాలాలను పరిశీలించి పనులు పూర్తి చేయడానికి మన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాయికల్ పట్టణానికి ఇటీవల 15 కోట్ల రూ:ల నిధులు మంజూరు చేయగా, అట్టినిధుల నుండి పట్టణ అభివృద్ధి కి ప్రణాళికల ప్రకారం ప్రజలకు అవసరమైన అతి ప్రాధాన్యమైన పనులను పూర్తి చేయుటకు అంచనాలను రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం పట్టణంలోని స్థానిక గుడేటిరెడ్డి సంఘంలో సీ.ఎం. సహాయ నిధి ద్వారా మంజూరైన 67 మంది లబ్ధిదారులకు 19 లక్షల 60 వేల రూ:ల చెక్కులను మరియు 71 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన 71 లక్షల రూ:ల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అందజేశారు అనంతరం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత పాత బకాయిలు మూడు కోట్ల రూపాయలు మంజూరుచేశామని నూతనంగా 3 కోట్ల నిధులతో పనులు జరుగుతున్నాయని, రైతు భరోసా తో పేద,సన్నకారు రైతుల ఖాతాలలో డబ్బులు జమయ్యాయన్నారు. సన్న బియ్యం పంపిణీ తో నిజమైన ఆహార భద్రత అని, నూతన రేషన్ కార్డుల మంజూరు తో పేదల కళ్ళల్లో ఆనందం, ఉచిత కరెంటుతో పేదలకు ఆర్థిక భారం తగ్గిందన్నారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల తహసిల్దార్ నాగార్జున, మండల అభివృద్ధి అధికారి చిరంజీవి, రాయికల్ మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు, పాక్స్ చైర్మన్ మల్లారెడ్డి ,నాయకులు రాజారెడ్డి, రవీందర్రావు, రవీందర్, శ్రీనివాస్ అనుపురం శ్రీనివాస్, తిరుపతి గౌడ్, మాజీ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## మర్కూక్ మండల కేంద్రంలో శ్రమ జీవన కెరటాలు పుస్తక ఆవిష్కరణ సభ



అక్షర విజేత గజ్వేల్:

మర్కుక్ మండల కేంద్రంలో జిల్లా స్థాయి భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం ఆధ్వర్యంలో శ్రమ జీవన కెరటాలు పుస్తక ఆవిష్కరణ సభ జిల్లా అధ్యక్షులు నర్రా బిక్షపతి, మండల అధ్యక్షులు అంకిరెడ్డిపల్లి నర్సింలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పుస్తక ఆవిష్కర్తలుగా మరణించిన కార్మిక కుటుంబ సభ్యులను పిలిచారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు కామల్ల ఐలయ్య,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయికుమార్, రాష్ట్ర కోశాధికారి తాటికొండ మధు హాజరయ్యారు.ముందుగా మరణించిన కార్మికుల ను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఐలయ్య మాట్లాడుతూ దశాబ్దాల కాలం నుండి అనేక కారణాలవల్ల మరణించిన వారి కోసం శ్రమ జీవన కెరాటాలు అనే పుస్తకం రచించడం జరిగిందని తెలియజేశారు. మండల కేంద్రంలో కార్మిక సంఘం భవనం నిర్మాణానికి కృషి చేస్తామని తెలియజేశారు. గత ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు నుండి డబ్బులు కాచేసిందని నేటి రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే తీరుగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. వెల్ఫర్ బోర్డు ను ప్రైవేటు రంగాలకు అప్పగిస్తుందని అట్టి డబ్బులను మనం వినియోగించుకోవాలని తెలియజేశారు. జిల్లా లో ప్రతి ఒక్కరికి లేబర్ కార్డు వచ్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నర్రా బిక్షపతి, సిద్దిపేట జిల్లా నాయకులు తోట లక్ష్మణ్,మర్కుక్ మండల అధ్యక్షులు అంకిరెడ్డి పల్లి నర్సింలు, పాతూరు సాయిలు, మండల కోశాధికారి తోట గణేష్, ప్రధాన కార్యదర్శి కిషన్, ప్రచార కార్యదర్శి శ్రావణ్ కుమార్, భవన నిర్మాణ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలతో జీవితాలను నాశనం చేసుకోవద్దు



అక్షర విజేత, మోర్తాడ్ :

యువత విద్యార్థులు మత్తు పదార్థాలతో జీవితాలు నాశనం చేసుకోవద్దని మోర్తాడ్ ఎస్సై బి విక్రమ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పాఠశాల, జూనియర్ కాలేజీలో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగాన్నినిరోధించేందుకు ప్రజల్లో అవగాహన పెంచే ఉద్దేశంతో మోర్తాడ్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై విక్రమ్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులతో 2కే రన్ నిర్వహించమని అనంతరం పాఠశాలలో అలాగూ జూనియర్ కాలేజీ విద్యార్థుల కోసం వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి అందజేశామని అన్నారు. యువతలో మత్తు పదార్థాల ముప్పు గురించి అవగాహన కల్పించి, ఆరోగ్యకరమైన జీవితాన్ని ప్రోత్సహించడం. విద్యార్థులు ఉపాధ్యాయులు, స్థానిక ప్రజల నుండి మంచి స్పందన లభించిందని, మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు పటిష్టంగా అమలు చేస్తున్నామని అన్నారు. మత్తు పదార్థాలు జీవితాన్ని నాశనం చేస్తాయని, మాదక ద్రవ్యాలు వినియోగిస్తే చట్టపరమైన శిక్షకు లోనవుతారని అన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయించిన వాడిన సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. డ్రగ్స్ గంజాయి వల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తి మానసిక స్థితి దెబ్బతింటుందని దీంతో చదువుపై ఆసక్తి తగ్గి అనేక దుష్పరిణమాలకు దారి తీస్తుందని వీటికి దూరంగా ఉండాలని ఎస్సై బి. విక్రం అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ సిబ్బంది పాఠశాల సిబ్బంది పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మారుతి వీధిలో పునఃనిర్మాణ పనులను పరిశీలించిన నేతలు



అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:

మారుతి వీధి, ముండా మార్కెట్ ప్రాంతంలో 50 ఏళ్ల క్రితం నిర్మించిన పబ్లిక్ టాయిలెట్ల పునరుద్ధరణ పనులను స్థానిక కార్పొరేటర్ కొంటాం దీపిక పరిశీలించారు . వెంటనే చర్యలు తీసుకుని మరమ్మత్తులు ప్రారంభించినందుకు వీధి వ్యాపారులు, షాపు యజమానులు ఆనందం వ్యక్తం చేశారు. అధికారులతో మాట్లాడిన సమయంలో, వీధి విక్రేతలు పునరుద్ధరణపై కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల వాడుకకు అనుకూలంగా మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ జీతు, కమిటీ మెంబర్లు ప్రశాంత్, గణేష్, రాహుల్, నర్సింగ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జిఎంఆర్ ను కలిసిన గుమ్మడిదల మున్సిపల్ కమిషనర్



అక్షర విజేత పటాన్చెరు

ఇటీవల జరిగిన బదిలీలలో గుమ్మడిదల మున్సిపల్ కమిషనర్
గా బదిలీపై వచ్చిన దశరథ్ బుధవారం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఏర్పడిన గుమ్మడిదల మున్సిపల్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని సూచించారు.

## ఏడుపాయల వనదుర్గాభవానీ మాతను దర్శించుకున్న రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



అక్షరవిజేత,పాపన్నపేట

తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రసిద్ధి చెందిన శ్రీ ఏడుపాయల వనదుర్గా భవాని మాతను బుధవారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యులు తదితరులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమీషన్ సభ్యులు నీలిమ దేవి, రాంబాబు నాయక్, శంకర్, లక్ష్మీనారాయణ, ప్రవీణ్ తదితరులు అమ్మవారి ప్రధాన గర్భాలయంలో వనదుర్గా మాత అమ్మవారిని దర్శించుకొని కుంకుమార్చన, విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారి అనుగ్రహాన్ని తీర్థప్రసాదాలను కమిషన్ చైర్మన్, సభ్యులకు అందజేశారు. ఆలయ మర్యాదలతో ఆలయ ఈఓ చంద్రశేఖర్ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమీషన్ సభ్యులకు పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాపన్నపేట తహసిల్దార్ సతీష్ కుమార్, పాపన్నపేట పోలీస్ సిబ్బంది, ఏడుపాయల దేవస్థానం సిబ్బంది సూర్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## 27న హైదరాబాదులో జరిగే తె.వి.ప.క ధర్నా విజయవంతం చేయండి

**డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు యం.బాలయ్య**

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :



ఉపాధ్యాయుల సర్దుబాటు పేరుతో విద్యార్థుల సంఖ్య ప్రాతిపదికన ఉపాధ్యాయులను కేటాయించే ప్రక్రియ లోపభూయిష్టంగా ఉందని, అనధికార రేషనలైజేషన్ కిందకు వస్తుందని ప్రాథమిక పాఠశాలల్లో కనీసం ఇద్దరు టీచర్లు, ఆతర్వాత 20 మందికి ఒక ఉపాధ్యాయుని చొప్పున తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలని, ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య కాకుండా 25 మంది విద్యార్థులకు ఒక సెక్షన్ గా పరిగణలోకి తీసుకొని ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలని డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం. బాలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం కూడా విద్యారంగ సమస్యలు పరిష్కారం కాకపోగా కొత్త సమస్యలు సృష్టించబడుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురికాబడి క్షీణదశకు చేరుకున్నదనన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా అధికారంలోకి రాకముందు అనేక హామీలు ఇచ్చి విద్యారంగానికి తక్కువ బడ్జెట్ కేటాయించిందని. సర్దుబాటు పేరుతో అనధికార రేషనలైజేషన్ ప్రక్రియ చేపడుతున్నదని, డైట్ కళాశాలలో ఖాళీలు, ఉపవిద్యాధికారుల పోస్టుల ఖాళీలు, డిఇవో పోస్టుల ఖాళీలు, మండల విద్యాధికారుల పోస్టులు ఖాళీలు అనేకం ఉన్నప్పటికీ భర్తీ చేయకుండా ఇన్చార్జి పేర్లతో కొనసాగిస్తున్నారని తెలిపారు. పూర్తిస్థాయి పర్యవేక్షణ పోస్టులను పదోన్నతుల ద్వారా నింపాలని ఉన్నత పాఠశాలలో సెక్షన్ల ఆధారంగా ఉపాధ్యాయుల కేటాయింపు జరగాలని తదితర సమస్యలపై తెలంగాణ విద్యా పరీక్ష కమిటీ ఆధ్వర్యంలోఈనెల 27న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాలో అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేసిన త్యాగాలను యువత గుర్తుంచుకోవాలి



అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:

భారతదేశ చరిత్రలో చీకటి అధ్యాయంగా మిగిలిన ఎమర్జెన్సీ విధించిన దుర్దినాన్ని గుర్తిస్తూ, సికింద్రాబాద్‌లో బీజేపీ నేతలు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ప్రజాస్వామ్యాన్ని ఉక్కుపాదంతో తొక్కిన ఎమర్జెన్సీ రోజును, వ్యక్తి స్వేచ్ఛను కాలరాసిన రోజుగా నేతలు పునఃస్మరించుకున్నారు.

ఈ సందర్భంగా ఆ సమయంలో జైళ్లలో మగ్గిన మహనీయులను గుర్తుచేసేలా, సీనియర్ నాయకులు వెంకట్ రమణిని, ఆర్ఎస్ఎస్ ప్రముఖులు గాధ్రజీ ని, రాముని బీజేపీ జిల్లా అధ్యక్షులు గుండాగోని భరత్ గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఈ.వి. నరేష్, రవి ప్రసాద్ గౌడ్, కనకట్ల హరి, ప్రభు గుప్త, నాగేశ్వర్ రెడ్డి, ఆకారం రమేష్, అంబాలా రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ ప్రెస్ జే.ఏ.సీ కార్యాలయానికి వాటర్ డిస్పెన్సరీ అందజేత



**అక్షర విజేత, రాయికల్:**

రాయికల్ మండల ప్రెస్ జే.ఏ.సీ కార్యాలయానికి లయన్స్ క్లబ్ రాయికల్ ఆధ్వర్యంలో నీటిని నిల్వ ఉంచుకొని త్రాగటానికి కొరకు వేడి ,చల్లని నీరు ను పంపిణీ చేసే యంత్రము (వాటర్ డిస్పెన్సరీ) ను లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ నడిపెల్లి వెంకటేశ్వర్రావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయికల్ పురపాలక సంఘం మాజీ చైర్మన్ మోర హనుమాన్లు లయన్స్ క్లబ్ రాయికల్ కార్యవర్గ సభ్యులు కొత్తపెల్లి రంజిత్, మచ్చ శేఖర్, శ్రీనివాస్ నరసయ్య ,ఆదిరెడ్డి గంగాధర్, రమేష్ ,భూమయ్య పాత్రికేయులు రవి, శేఖర్ గంగాధర్ సాయికుమార్, శంకర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విదార్థిని,విద్యార్థులకు చేయూతను అందించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**అక్షర విజేత ఖమ్మం:-**

ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని జలగంనగర్ నందు నిరుపేదల కుటుంబాలకు సుమారు పదిహేను కుటుంబాలకు చెందిన విదార్థిని,విద్యార్థులకు తన వంతు సహాయంగా నోట్ బుక్స్,ప్యాడ్లు,పలకలు మరియు కంబాక్స్ కిట్స్ లను అందజేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విదార్థిని,విద్యార్థులకు మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు మరియు మన ఎదులాపురం మున్సిపాలిటీ కి మంచి పేరు, ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.అలాగే వారికి చదువుకోవడానికి విధర్థిని,విద్యార్థులకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు సంగయ్య, నాగయ్య, అబ్దుల్,కళ్లెం.శేష్ రెడ్డి,ప్రియాంక, నవీన్, మెఫీ వికలాంగుల కేంద్రం నిర్వాహకురాలు ప్రమీల మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ కృష్ణరాజుకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కిషన్ రెడ్డి.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొప్పు జంగయ్య కుమారుడు, ఆదిభట్ల మాజీ కౌన్సిలర్ కొప్పు కృష్ణరాజు తెల్లవారుజామున అనారోగ్య కారణంతో కన్నుమూశారు. ఆయన పార్థివ దేహానికి బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ గ్రంథాలయ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీపీ కృపష్, పల్లె గోపాల్ గౌడ్, మాజీ సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు లావణ్య పాండురంగారెడ్డి, నారాని మౌనిక సుధాకర్ గౌడ్, జెర్కోని రాజు, పాతూరు రాకేష్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



# డ్రగ్స్ మహమారిని తరిమేద్దాం
# డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాం




**మత్తు పదార్థాల రహిత జిల్లాకు ప్రతి ఒక్కరూ సహకరించాలి**
**మత్తు చేస్తుంది జీవితాన్ని చిత్తు**
**గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా**

**అక్షర విజేత గజ్వేల్:**

యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వారోత్సవాల సందర్భంగా గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా బాయ్స్ ఎడ్యుకేషన్ హబ్ విద్యార్థులకు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. మానవహారం నిర్వహించారు.గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా మాట్లాడుతూ యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వారోత్సవాల సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రజలకు యువకులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని తెలిపారు.యువత ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి ఉండవలసిన వారు, కొంతమంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని మత్తుకు అలవాటు పడి గంజాయి అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు వారి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు.గంజాయి వంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతాయని నరాలు,గుండె సహా ప్రధాన అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నదని తెలిపారు.గ్రామాలలో పట్టణాలలో మారకద్రవ్యాల విషయములో మారకద్రవ్యాలకు యువతను దూరంగా ఉంచాలని డ్రగ్ రహిత తెలంగాణ సమాజం కొరకు అందరూ కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హబ్ ప్రిన్సిపల్ శ్రీనివాస్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో బీజేపీ చైతన్య సభలకు ముహూర్తం సిద్ధం

- నేడు ఖమ్మంలో పర్యటించనున్న ఈటెల రాజేందర్.
- ప్రజాస్వామ్య పరిరక్షణకు ఉద్యమం అవసరం.
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు.

**అక్షర విజేత ఖమ్మం:**

1975లో కాంగ్రెస్ ప్రభుత్వం విధించిన ఎమర్జెన్సీకి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఎంతవాటిదో నేటి పరిస్థితుల్లో మరింత స్పష్టమవుతోంది అని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఈనెల 26 వ తేదీన ఖమ్మం పట్టణంలోని మినర్వా గ్రాండ్ హోటల్లో జరగబోయే బీజేపీ చైతన్య సభల నేపథ్యంలో మీడియాకు వివరాలు తెలియజేశారు.

"1975 జూన్ 25న అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ ప్రజాస్వామ్యానికి శరవేగంగా దెబ్బ కొట్టిన ఘోర చీకటి అధ్యాయంగా చరిత్రలో నిలిచిపోయింది. లక్షల మంది నాయకులను అకారణంగా జైళ్లకు తరలించారు. మౌలిక హక్కులు నిలిపివేశారు. అబద్ధాలను ప్రచారం చేశారు. అలా కాంగ్రెస్ విధించిన ఎమర్జెన్సీపై బీజేపీ చైతన్యం కలిగించాలనే లక్ష్యంతో దేశవ్యాప్తంగా సమావేశాలు నిర్వహిస్తోంది. ఈ క్రమంలోనే రేపు మన ఖమ్మం పట్టణంలో ఒక చారిత్రక సభ జరుగుతోంది," అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, బీజేపీ ముఖ్యనేత ఈటెల రాజేందర్ , కేంద్ర మాజీ ఎంపీ ఆజ్మీరా సీతారాం నాయక్ పాల్గొంటున్నట్లు తెలియజేశారు. "ఈటెల బహుళ అనుభవం కలిగిన నాయకుడు. ఆయన ప్రసంగం ఖమ్మం ప్రజలకు ప్రేరణనిచ్చేలా ఉంటుంది. బీజేపీ గెలిచిన తర్వాత తెలంగాణలో ప్రజాస్వామ్య వ్యవస్థల పునర్నిర్మాణం ఎలా జరగాలి అనే అంశాలను ఆయన స్పష్టంగా వివరిస్తారు," అని పేర్కొన్నారు. అదే విధంగా, మధ్యాహ్నం 2 గంటలకు ఖమ్మం నగరంలోని మినర్వా గ్రాండ్ హోటల్లో ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభమవుతుందనీ, 2.30 గంటలకు ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం 3.30 గంటలకు పాలేరు నియోజకవర్గం లోని కూసుమంచి బీవీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో బహిరంగ సభ ప్రారంభమవుతుందని వెల్లడించారు.



సభకోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని చెప్పారు.జిల్లాలోని కార్యకర్తలు, మద్దతుదారులు, ప్రజాస్వామ్యాన్ని ప్రేమించే ప్రతిఒక్కరూ ఈ చైతన్య సభకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,**
**చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు.**
**నగరంలో పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం పెంపుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.**
**సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలి.**
**-ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 4వ డివిజన్‌లో**
**సీసీ రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల.**





**అక్షర విజేత ఖమ్మం:-**

అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంత్రి, నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి బుధవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 4వ డివిజన్ రాజీవ్ నగర్ గుట్ట ప్రాంతంలో టి.యు.ఎఫ్. ఐ.డి.సి. నిధులు 50 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 4వ డివిజన్ రాజీవ్ నగర్ గుట్ట ప్రాంతంలో అవసరమైన విద్యుత్ లైన్లు వేసేందుకు నిధులు చెల్లించామని, స్థానిక అధికారులు దగ్గరుండి సరిగ్గా పని చేయించుకోవాలని అన్నారు. నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. వ డివిజన్ లో ప్రజలందరి భాగస్వామ్యంతో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టాలని అన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన పనులు వానలు రాకముందే పూర్తి చేయాలని, డ్రైయిన్ నిర్మాణ పనులు ప్రాధాన్యతగా చేపట్టాలని అన్నారు. 100 రోజుల యాక్షన్ ప్లాన్ అన్ని డివిజన్ లలో అమలు చేయాలని, వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పేదలు నివసించే ప్రాంతాల్లో అధిక శ్రద్దతో ప్రభుత్వ కార్యక్రమాలు అమలు చేయాలని అన్నారు. నగరంలో పెండింగ్ అంతర్గత రోడ్డు, డ్రైయిన్ నిర్మాణ పనులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, వర్షాకాలం ముగిసిన తర్వాత వాటిని మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. డివిజన్ ను పరిశుభ్రంగా ఉంచుకోవడం, పెద్ద ఎత్తున మొక్కలు నాటి పచ్చదనం పెంచడం బాధ్యతగా చేయాలని, ఖాళీ స్థలంలో నీరు నిల్వ ఉండకుండా, చెత్త పేరుకొని పోకుండా చూడాలని, ప్రైవేట్ ఖాళీ స్థలాలకు ఫెన్సింగ్, గ్రౌండ్ లెవెలింగ్ వంటి పనులు చేపట్టాలని భూ యజమానులకు నోటీసులు జారీ చేయాలని అన్నారు.

నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ డివిజన్ లో అంతర్గత రోడ్లు, డ్రైయిన్ నాణ్యతతో నిర్మించుకోవాలని అన్నారు. మన ఇంటి ముందు చెత్త వేయవద్దని, కార్పోరేషన్ అధికారులకు సహకరించాలని అన్నారు. ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని, ప్రజలు తమ వంతు బాధ్య నెరవేర్చాలని అన్నారు.

నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ 580 మీటర్ల మేర రోడ్డు నిర్మాణ పనులకు 50 లక్షల రూపాయలతో నేడు శంకుస్థాపన చేశామని అన్నారు. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు రోడ్డు విస్తరణ పనులు, పేయింటింగ్ పనులు, పారిశుధ్య నిర్వహణ కోసం నూతన వాహనాలను కొనుగోలు చేశామని అన్నారు. నగరంలో ప్రజలకు ప్రాథమిక వసతుల కల్పన లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, పబ్లిక్ హెల్త్ ఇఇ వి.రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం. ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు, కార్పొరేటర్ లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

-ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సేవలు అందించాలి.
-కిచెన్ లో మెనూ ప్రకారం భోజనం శుచికరంగా తయారు చేయాలి.
-డ్రగ్స్ (మందుల) కొరత ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలి.






అక్షర విజేత ఖమ్మం:-

మెరుగైన సేవలతో ప్రజల్లో ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

జిల్లా కలెక్టర్, బుధవారం ఉదయం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న టాయిలెట్స్, డయాలసిస్ వార్డు, ఫార్మసీ స్టోర్, జనరల్ వార్డు, కిచెన్ లను తనిఖీ చేసి, ఆసుపత్రిలోని రోగులతో కలెక్టర్ మాట్లాడారు. వారికి అందుతున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పురుషుల మెడికల్ వార్డు లో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడు, ఏ ఇబ్బందితో ఆసుపత్రికి వచ్చింది, డాక్టర్లు చూశారా, మందులు ఇచ్చారా, పరీక్షలు చేస్తున్నారా, నర్సులు, సిబ్బంది సేవలపై రోగులను అడిగి కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ

ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మనం మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆసుపత్రి ప్రాంగణం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుద్ధ్యం అంశంలో ఎటువంటి లోటుపాట్లు ఉండటానికి వీలు లేదని, అత్యంత ప్రాధాన్యత అంశంగా పరిగణించాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

ప్రభుత్వ ఆసుపత్రి ఫార్మసీ స్టోర్ లో అన్ని రకాల డ్రగ్స్ ( మందులు) అందుబాటులో ఉండాలని, ఏ డ్రగ్ స్టాక్ చివరికి వచ్చినా లేఖ రాసి వదిలేయకుండా వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలని, వైద్య శాఖ ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు ఫాలో అప్ అవుతూ ఆసుపత్రిలో మందుల స్టాక్ వచ్చేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఆసుపత్రిలో కిచెన్ విభాగంపై ఫిర్యాదులు రాకుండా చూడాలని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం రుచి, శుచికరమైన ఆహారం అందించాలని, ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఆసుపత్రిలో ఉన్న ల్యాబ్ ద్వారా అవసరమైన రోగులకు రెగ్యులర్ గా నిర్ధారణ పరీక్షలు జరపాలని, పరీక్ష ఫలితాలను సకాలంలో అందించాలని అన్నారు. పరీక్షల రిజిష్టరు ను పరిశీలించి, ఏ ఏ పరీక్షలు చేపడుతున్నది, ఫలితాలు ఇస్తున్న వివరాలు పరిశీలించారు. పరీక్షల కిట్ల లభ్యతను అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు ఎటువంటి పరీక్షల నిమిత్తం రాయవద్దని కలెక్టర్ తెలిపారు. సమయపాలన పాటించాలని, అనుమతి లేకుండా గైర్హాజరు కారాదని అన్నారు.

ఈ ఆకస్మిక తనిఖీ సమయంలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎల్. కిరణ్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. బి. కిరణ్ కుమార్, ఆర్ఎంఓ డా. రాంప్రసాద్, డా. రాంబాబు, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## భారత రాజ్యాంగ విలువలు, ఓటు హక్కు, మహనీయుల ఆశయ సాధనే లక్ష్యంగా పాద యాత్ర



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

దేశంలోని ప్రతి పౌరునికి మన భారత రాజ్యాంగ విలువలు, ఓటు హక్కు ప్రాధాన్యత తెలియచేస్తూ మహనీయుల ఆశయ సాధనే లక్ష్యంగా పాద యాత్ర చేపట్టడం జరిగిందని ధర్మసమాజ్ పార్టీ (డిఎస్పి) జిల్లా అధ్యక్షులు మహిపాల్ మహారాజ్ తెలిపారు. నిజామాబాద్ పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్రంలో మూడు కోట్ల మంది బీసీ ఎస్సీ ఎస్టీ 90శాతం ప్రజల రాజస్థాపనకై డాక్టర్ విశారదన్ మహరాజ్ 10,000 కిలోమీటర్ల పాదయాత్ర నిజామాబాద్ జిల్లా పట్టణ కేంద్రానికి చేరుకొని నేటికీ మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్నందుకు గుర్తుగా బుధవారం శిలాఫలకానికి రంగులు వేసి పూలమాలలు వేయడం జరిగిందని తెలిపారు. అనంతరం డిఎస్పి జిల్లా అధ్యక్షులు మహిపాల్ మహారాజ్ మాట్లాడుతూ స్వరాజ పాదయాత్ర ఉద్దేశాన్ని గుర్తుచేస్తూ పాదయాత్రలో విశారదన్ సార్ మాట్లాడిన మాటలు గుర్తు చేస్తూ భారత రాజ్యాంగ విలువలు, ఓటు హక్కు ప్రాముఖ్యత, మహనీయుల ఆశయ సాధన కై సాగిన పాదయాత్ర అనంతరం హైదరాబాదులో భారీ బహిరంగ సభ పెట్టి ధర్మసమాజ్ పార్టీని ఆవిష్కరించారు. అణగారిన వర్గాల రాజ్యం కోసం ధర్మ సమాజ్ పార్టీ పాటు పడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రాష్ట్ర కార్యదర్శి సుమన్ మహారాజ్, జిల్లా నాయకులు ప్రశాంత్, రమేష్, మండలాల అధ్యక్షులు శ్రీకాంత్, ఉమేష్, గంగాధర్, కిషన్, పోచయ్య, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ కూకట్ పల్లి కన్వీనర్ గా రేగోడ్ నగేష్

అక్షర విజేత, కుత్బుల్లాపూర్




ఆర్మూర్ క్షేత్రీయ ఇంజనీరింగ్ కళాశాల లో జరిగినటువంటి తెలంగాణ ప్రాంత అభ్యాస వర్గాలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జానారెడ్డి గాజులరామారంకి చందినటువంటి రేగోడ్ నగేష్ ను కూకట్పల్లి విభాగ్ కన్వీనర్ గా నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం విద్యారంగ సమస్యలపై పోరాటం చేస్తామని, తమ పై నమ్మకం ఉంచి ఈ అవకాశాన్ని కల్పించిన ఏబీవీపీ రాష్ట్ర శాఖా కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పరిశుభ్రమైన ఖమ్మం నగరం తయారు చేసేందుకు ప్రజలు సహకరించాలి

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,
చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు.
ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 11వ డివిజన్ వరదయ్య నగర్‌లో
పారిశుద్ధ్య ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల.ఖ





అక్షర విజేత ఖమ్మం:-

పరిశుభ్రమైన ఖమ్మం నగరం తయారు చేసేందుకు ప్రజలు సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

మంత్రి, నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి బుధవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 11వ డివిజన్ వరదయ్య నగర్ లో నిర్వహించిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూవానలు రాక ముందే కార్పోరేషన్ అధికారులు ప్రత్యేక చొరవతో కాల్వలో మురుగు నీరు నిల్వ ఉండకుండా, ఎక్కడా చెత్త పేరుకొని పోకుండా, దుర్గందం రాకుండా 100 రోజుల ప్రణాళిక సిద్ధం చేసుకుని గత 20 రోజులుగా ప్రతి డివిజన్ లో ప్రజల సహకారంతో ముందుకు సాగుతున్నారని అన్నారు.ప్రతి ఇంటి నుంచి చెత్తను రోజూ సేకరిస్తున్నట్లు, రోడ్లు, డ్రైయిన్ లలో చెత్త వేయవద్దని అన్నారు. పరిశుభ్రమైన ఖమ్మం తయారు చేసేందుకు కార్పొరేషన్ చేసే కృషికి ప్రజలు సహకరించాలని మంత్రి కోరారు. మన నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటే మనకు, మన పిల్లలకు మంచి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు.ార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ

100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా ప్రతి డివిజన్ లో ఉన్న డ్రైయిన్లను శుభ్రం చేయడం, పెద్ద ఎత్తున మొక్కలు నాటడం, పిచ్చి మొక్కల తొలగింపు వంటి కార్యక్రమాలను చేపట్టామని అన్నారు.

నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ 11వ డివిజన్ లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టామని, రోడ్లను, డ్రైయిన్ లను శుభ్రం చేస్తున్నట్లు తెలిపారు. 20 రోజుల క్రితం వర్షాకాలంలో పారిశుద్ధ్య నిర్వహణకు వంద రోజుల స్పెషల్ డ్రైవ్ చేపట్టామని అన్నారు. అంతకుముందు మంత్రి వరదయ్య నగర్ లో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, పబ్లిక్ హెల్త్ ఇఇ వి. రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి సభావత్ రామచంద్రనాయక్ చౌహాన్

అక్షర విజేత, దుండిగల్



సేవాలాల్ సేన సెంట్రల్ కమిటీ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జూన్ 28 , 29 తేదీన హైదరాబాద్ ఉప్పల్ రామంతపురం ప్రగతి నగర్ లో జరిగే సేవాలాల్ సేన రాష్ట్ర స్థాయి సామాజిక, రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సేవాలాల్ సేన కార్యదర్శి రామచంద్రనాయక్ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సేవాలాల్ రాష్ట్ర కార్యాలయం నుండి మాట్లాడుతూ గిరిజనులు రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని దానికి అనుగుణంగా సామాజిక, రాజకీయ శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం చాలా అవసరం అన్నారు అందులో భాగంగా సేవాలాల్ సేన రాష్ట్రంలో ఉన్నటువంటి 33 జిల్లాల్లో సేవాలాల్ సేన సైనికులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

## ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం సిరికొండ మండల నూతన కమిటీని సన్మానించిన రూరల్ ఎమ్మెల్యే

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

సిరికొండ మండలం ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నూతన కమిటీ కార్యవర్గం సభ్యులు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ, నూతన కార్యవర్గాన్ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డెలికేట్ శేఖర్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రన్న, జిల్లా ఎస్టీ సెల్ కాంగ్రెస్ నాయకులు మాలావత్ సంతోష్ నాయక్, శివాజీ నాయక్ ,చందర్ నాయక్, రవి నాయక్, మోజీరా నాయక్, రవి నాయక్, జీవన్ నాయక్, మోహన్ నాయక్, రూప్ సింగ్ మోహన్లాల్ ,బాలసింగ్, రాంరెడ్డి, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ సిరికొండ మండలం నతన కమిటీ అధ్యక్షుడు బాధవత్ రూప్ సింగ్ నాయక్, ప్రధాన కార్యదర్శి మాలవత్ రవి నాయక్, ఉపాధ్యక్షులు గుగ్లోత్ బాలరాజ్ నాయక్,గణేష్ నాయక్, కార్యదర్శి పిపావత్ రమేష్ నాయక్, కోశాధికారిగా కేతావత్ బధ్య నాయక్, సిరికొండ మండల బంజార సేవా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పడకేసిన పల్లె దవాఖానాలు

ఐద్వా నాయకులు పాలడుగు పల్లె దవాఖాన,సందర్శన.



అక్షర విజేత ఖమ్మం:-

పల్లెల్లో గల పల్లె దవాఖానాలు డాక్టర్లు, సిబ్బంది, మందులు లేమితో ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో పల్లె దవాఖానాలు పడకేశా యని ఐద్వా వైరా మండల అధ్యక్షురాలు బాణాల వెంకట్రావమ్మ అన్నారు.

వైరా మండల పరిధిలో గల పాలడుగు పల్లె దవాఖాన సబ్ సెంటర్ ను భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) వైరా మండల కమిటీ ఆధ్వర్యంలో పాలడుగు దవాఖానను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. దవఖాన బిల్డింగు కూలిపోయే స్థితిలో ఉంది. ఇక్కడి డాక్టర్ పోస్టు ఖాళీగా ఉంది. అదేవిధంగా దవాఖానాలో పాము కాటుకు ,కుక్క కాటుకు మందులు అందుబాటులో లేవని ఐద్వా బృందం దృష్టికి వచ్చాయి. పల్లెల్లో పేదలకు ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంటాయని లక్ష్యంతో ఏర్పాటు చేసిన దవాఖానాల్లో డాక్టర్లు మందులు లేక పేద ప్రజలకు జబ్బు చేస్తే దూర ప్రాంతాలకు వెళ్లి ప్రైవేట్ హాస్పిటల్స్ వెళ్ళవలసి వస్తుందని తద్వారా పేదలు ఆర్థిక భారంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె అన్నారు. కుక్క కాటు పాము కాటుకు గురైన వారు దవాఖానాలో డాక్టర్లు లేక దూర ప్రాంతంలో గల దవాఖాన కు వెళ్లే లోపు ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని ప్రభుత్వం వెంటనే ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను భర్తీ చేయాలని బిల్డింగులేని దవాఖానాలు బిల్డింగును నిర్మించాలని దవాఖానాల్లో కుక్కకాటుకు పాముకాటుకు మందులు అందులో బాటులో ఉంచాలి అని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్షాకాలం ప్రారంభమైందని డెంగ్యూ , మలేరియా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని వెంటనే ప్రభుత్వం పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. పల్లెల్లో గల పేదల ఆరోగ్య సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో ప్రజల సమీకరించి ఉద్యమం చేయవలసి వస్తుందని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల నాయకులు షేక్ మజీద్ బి, షేక్ రెహనా, షేక్ షైనాబీ , సిహెచ్ రేణుక, ఝాన్సీ రాణి, షేక్ కాతునా బేగం తదితరులు పాల్గొన్నారు.


printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com